www.prajasakti.com
ప్రజాశక్తి
సోమవారం 29 ఏప్రిల్ 2024 8 పేజీలు

వైఎస్ఆర్

అన్నమయ్య

రసవత్తరంగా రాజంపేట రాజకీయం

ఆకేపాటి, సుగవాసి మధ్య పోరు

అసంతృప్త సెగల్లో ప్రధాన పార్టీలు

మేడా అనుచరులు టిడిపిలోకి భారీ వలస

టిడిపి ఇన్‌ఛార్జి బత్యాల నుంచి తీవ్ర వ్యతిరేకత

ఎజెండాగా జిల్లా కేంద్రం ఏర్పాటు

రాజంపేట రాజకీయం రసవత్తరంగా మారింది. ప్రధాన రాజకీయ పార్టీలైన వైసిపి, టిడిపిల్లో అసంతృప్తుల సెగ రాజ్యమేలుతోంది. వైసిపి ఎమ్మెల్యే మేడా, రాజంపేట టిడిపి ఇన్‌ఛార్జి బత్యాలకు టికెట్ లభించని నేపథ్యంలో తీవ్ర అసంతృప్తి నెలకొంది. ఎమ్మెల్యే మేడా మల్లికార్జునరెడ్డి అనుచరులు వందలాది మంది టిడిపిలోకి వలసలు వెళ్లడం చర్చనీయాంశంగా మారింది. ప్రతి పార్లమెంట్ నియోజకవర్గ కేంద్రాన్ని జిల్లా కేంద్రంగా ఏర్పాటు చేస్తామన్న వైఎస్ జగన్ హామీ అమలులో విఫలం కావడం తీవ్ర వ్యతిరేకతకు దారిసింది. రాజంపేటలో పార్టీలకు అతీతంగా వ్యతిరేకత వ్యక్తమవుతోంది. ఇటువంటి రాజకీయ పరిస్థితుల నేపథ్యంలో 2024 సార్వత్రిక ఎన్నిక ప్రధాన పార్టీలకు ప్రాణ సంకటంగా మారింది.

ప్రజాశక్తి - కడప ప్రతినిధి

రాజంపేట అసెంబ్లీలో 2.37,028 లక్షల ఓటర్లు ఉన్నారు. రాజంపేట, నందలూరు, ఒంటిమిట్ట, సిద్ధవటం, సుండుపల్లి, వీరబల్లి మండలాలు ఉన్నాయి. వైసిపి అనాదిగా ఒంటిమిట్ట, వీరబల్లి మండలాల్లో ఆధిక్యతను కొనసాగిస్తూ వస్తోంది. టిడిపి సుండుపల్లి, నందలూరు, సిద్ధవటం మండలాల్లో ఆధిక్యత కనబరుస్తూ వస్తోంది. ఏదో పార్టీ వైపు గాలివీచిన 1983, 2019 ఎన్నికలు మినహా మిగిలిన ఎన్నికల్లో బలమైన అభ్యర్థులనే విజయం వరిస్తూ వస్తోంది. ప్రస్తుత ఎన్నికల బరిలో వైసిపి తరుపున జిల్లా పరిషత్ చైర్మన్ ఆకేపాటి అమరనాథరెడ్డి, టిడిపి తరుపున జిల్లా పరిషత్ మాజీ చైర్మన్ సుగవాసి బాలసుబ్రమణ్యం పోటీ పడుతుండడం ఆసక్తికరంగా మారింది. సిపిఐ 2లో

పైపైకి నిమ్మ ధరలు

- ఎండలు ఎక్కువయ్యేకొద్దీ ధరలకు రెక్కలు
- తగ్గిన దిగుబడి.. సాగు విస్తీర్ణం...
- గిడ్డంగులు ఏర్పాటు చేస్తే విస్తీర్ణం పెరుగుతుంది

ప్రజాశక్తి-పులివెందుల టౌన్

ఎండలు విపరీతంగా పెరగడంతో నిమ్మకాయల ధరలు అదేస్థాయిలో పెరిగాయి. విస్తీర్ణం తగ్గడంతో పాటు దిగుబడి కూడా తగ్గడం వల్ల ధరలు పెరగడానికి కారణమని రైతులు పేర్కొంటున్నారు. ధరలు తగ్గినా రైతుకు లాభాలు వస్తున్నాయి. గిడ్డంగులు ఏర్పాటు చేస్తే విస్తీర్ణం పెరుగుతుందని వారు చెబుతున్నారు .రోజురోజుకు ధరలు పెరుగుతున్నాయి. వేసవి సీజన్‌లో నిమ్మకాయల వినియోగం ఎక్కువగా ఉంటుంది. ప్రస్తుతం నిమ్మకాయల దిగుబడి తగ్గడంతో ధర అమాంతం పెరిగిపోయింది. వాతావరణంలో వచ్చిన మార్పుల కారణంగా నిమ్మ దిగుబడి తగ్గింది. ఈ నేపథ్యంలో నిమ్మకాయలు సామాన్యుడికి దూరమయ్యే పరిస్థితి నెలకొంది. బహిరంగ మార్కె ట్‌లో గతంలో రూ.20లకు డజను నిమ్మకాయలు వరకూ ఇచ్చేవారు.. ప్రస్తుతం రూ.20లకు పెద్దవి అయితే రెండు లేదా మూడు,చిన్నవి అయితే ఐదు ఇస్తున్నారు. అంటే ఒక్కో నిమ్మ కాయ ధర రూ.10ల వరకూ పలుకుతోంది. వేసవి కాలం వచ్చిందంటే చాలు నిమ్మకు డిమాండ్ భారీగా పెరుగుతుంది. ఈ వినియోగం అనేది వేసవి కాలంలో మరింతగా పెరుగుతుంది. దీంతో మార్కెట్‌లో నిమ్మ ధరలు ఆకాశాన్ని అంటుతున్నాయి. ఎందుకంటే నిమ్మలో అధికంగా విటమిన్ సి కలిగి ఉంటుంది. ఎండ తాపాన్ని నుంచి బయటపడటానికి ఈ నిమ్మ బాగా ఉపయోగపడుతుంది. ఈ నిమ్మరసాన్ని ప్రజలు ఎక్కువగా మజ్జిగ, షర్బత్ లో వాడతారు. మార్కెట్ లో పెద్ద సైజు నిమ్మకాయలు అధిక ధర లభిస్తుంది . జిల్లా వ్యాప్తంగా రైతులు నిమ్మపంటను 940 2లో

పులివెందులలో సాగులో ఉన్న నిమ్మచెట్లు

మేడేను జయప్రదం చేయాలి

- సిఐటియు వైఎస్ఆర్ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శుల పిలుపు

ప్రజాశక్తి - కడప అర్బన్

జిల్లాలో మేడేను జయప్రదం చేయాలని సిఐటియు జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు కె.శ్రీనివాసులురెడ్డి, బి.మనోహర్ పిలుపు నిచ్చారు. ఆదివారం సిఐటియు జిల్లా కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 1886 సంవత్సరం ఆమెరికాలోని చికాగో నగరంలో కార్మిక వర్గం 8 గంటల పని దినం కోసం పెద్దఎత్తున పోరాటం చేశారని పేర్కొన్నారు. 8 గంటల పనిదినం సాధించిన రోజే మేడే అన్నారు. 138 సంవత్సరాలుగా సాధించుకున్న హక్కులు కనుమరుగయ్యే పరిస్థితి కనబడుతున్నాయని చెప్పారు. కార్మికులు ఐక్యం కావాలని పిలుపు నిచ్చారు. కష్టాలు, బాధలు, వేతన సమస్య, కనీస వేతనం సమస్యల పరిష్కారం కోసం ఎదురు చూస్తున్నారని తెలిపారు. దుకాణాల్లో 12 నుంచి 15 గంటలు పని చేస్తున్నారన్నారు. గత, ప్రస్తుత పాలకులు పట్టించుకోవడం లేదని పేర్కొన్నారు. ఎన్నికల కాలంలో మేడేని పెద్దఎత్తున నిర్వహించాలని సిఐటియు పిలుపు నిస్తుందని చెప్పారు. మండల, పట్టణ రంగాల, సంఘాల నాయకులు పాల్గొనాలని తెలిపారు. జిల్లాలో కార్మికుల ఓట్లు కోసం పాలకులు పాకులాడుతున్నారని పేర్కొన్నారు. ఏనాడు కార్మికు హక్కులు, 2లో

సమావేశంలో మాట్లాడుతున్న సిఐటియు నాయకులు

4న 'మన ఆర్థిక పరిస్థితి- భవిష్యత్తు'పై సదస్సు
2లో

బోరు వేసినా.. తప్పని తాగునీటి సమస్యలు
5లో

ఇండియా వేదికతోనే రాష్ట్రాభివృద్ధి
8లో

పైపైకి నిమ్మ ధరలు..

(మొదటిపేజీ తరువాయి) హెక్టార్లలో సాగుచేస్తున్నారు. పులివెందుల నియోజకవర్గంలో 240 హెక్టార్ లలో నిమ్మ సాగు ఉంది. మార్కెటింగ్ సౌకర్యం లేక నిమ్మ సాగుపై రైతులు ఆసక్తి చూపడం లేదు, వేంపల్లిలో మాత్రమే నిమ్మకాయల వ్యాపారులున్నారు. మార్కెట్‌లో నిమ్మకాయలను ఒక కిలో సుమారు రూ. 150 నుంచి రూ.200 వరకు ధర పలుకుతుంది. మార్కెట్‌లో నిమ్మకు అధిక ధరలు పలుకుతున్న చెట్లకు కాయలు లేవని రైతులు బాధ పడుతున్నారు. గత ఏడాది రాష్ట్రంలో వర్షాలు తక్కువగా కురియడం వలన భూమిలో నీటి శాతం తగ్గింది అని రైతులు చెబుతున్నారు. అమాంతంగా నిమ్మ ధరలు పెరగడంతో రైతులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. మరో రెండు నెలలు వరకు మార్కెట్ లో నిమ్మకు డిమాండ్ ఇలానే కొనసాగుతుందని మార్కెట్ వర్గాలు చెబుతున్నాయి.రోజురోజుకూ నిమ్మ ధరలు పెరుగుతున్నాయి. రెండు నెలల కిందట కిలో రూ.80 నుంచి రూ.120 ఉన్న ధర ఇప్పుడు ఏకంగా రూ.200 చేరుకుంది. ఒక దశలో కిలో రూ. 250కు చేరిందంటే నిమ్మ మార్కెట్ ఎంత జోరుకుతుందో అర్థమవుతుంది. ప్రస్తుతం నిమ్మ కాయ యాపిల్ ధరలతో పోటీ- పడుతోంది. అమాంతంగా పెరిగిన ధరలతో నిమ్మ రైతుల ఆనందానికి అవధులు లేకుండా పోయాయి. ధర మునుపెన్నడూ లేనంతగా పెరిగిపోతోంది. నాణ్యతను బట్టి మార్కెట్లో పండుకాయ కిలో రూ.180 పలకగా.. పచ్చి కాయ కిలో రూ. 250 మేర పలికింది. అయితే, దేశీయ మార్కెట్‌లో ప్రస్తుతం రూ. 250 నుండి రూ. 300 వరకూ పలుకుతోంది. నెల్లూరు మార్కెట్లో ఏకంగా బస్తా రూ .8500 ఉందంటే ఎంత మేరకు ధర పెరిగిందో అర్థమవుతుంది. రెండు నెలల నుంచి నిమ్మకు మంచి గిరాకీ రావడంతో నష్టాల్లో ఉన్న కౌలు రైతులు, నిమ్మ సాగు రైతులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. రైతులు, వ్యాపారులతో మాట్లా డుకుని నేరుగా మద్రాసు, విజయవాడ, తెనాలి, హైదరాబాద్, బెంగళూరు, జైపూర్, మహారాష్ట్ర మార్కెట్లకు నిమ్మకాయలను ఎగుమతి చేస్తున్నారు. ధర ఉండడంతో నిమ్మ సాగు రైతుకు మంచి లాభాలు వస్తున్నాయి.

దిగుబడి, విస్తీర్ణం తగ్గడంతో రేటు పెరిగింది

నిమ్మకాయల దిగుబడి తగ్గడంతో పాటు విస్తీర్ణం కూడా తగ్గడం వల్ల ధరలు విపరీతంగా పెరుగుతున్నాయి. అత్యధికంగా ఆంధ్రప్రదేశ్, మహారాష్ట్రలో నిమ్మ పంట ఎక్కువగా పండిస్తారు. కానీ ఈ ఏడాది మహారాష్ట్రలో దిగుబడి తగ్గడంతో అక్కడి నుంచి దిగుమతులు రాక రేటు పెరిగింది.

-పుల్లయ్య, నిమ్మకాయల వ్యాపారి, పులివెందుల.

గిడ్డంగులు ఏర్పాటు చేయాలి

నాలుగు ఎకరాలలో నిమ్మ సాగును చేశాం. ధరలు నిలకడగా లేకపోవడంతో దిగుబడి వచ్చినా మంచి లాభాలు పొందలేకపోతున్నాం. గిడ్డంగులను ఏర్పాటు చేస్తే నిమ్మ సాగు చేయడానికి రైతులు ముందుకు వస్తారు. అకాల వర్షాల వల్ల ఈ ఏడాది దిగుబడి పూర్తిగా తగ్గింది. ప్రభుత్వం నిమ్మ రైతులను క్రాప్ ఆధారంగా కాకుండా బీమా సౌకర్యం కల్పిస్తే రైతులకు మేలు జరుగుతుంది.

- వెన్నపూస రాజకుల్లారెడ్డి, రైతు, లింగాల మండలం

రసవత్తరంగా..

(మొదటిపేజీ తరువాయి) తరుపున బొక్కే విశ్వనాథనాయక్ బరిలో నిలవడం ఉత్కంఠను కలిగిస్తోంది. మైనార్టీ, క్రిస్టియన్ ఓట్లలో చీలిక తెచ్చే అవకాశం ఉన్న నేపథ్యంలో ఎవరు గెలిచినా స్వల్ప మెజార్టీతోనే గెలిచే అవకాశాలు ఉన్నట్లు పరిశీలకులు అంచనా వేస్తున్నారు.

అసంతృప్తి జ్వాలల్లో వైసిపి, టిడిపి

ఆకేపాటి సుగవాసి తీవ్ర అసంతృప్తిని ఎదు ర్కొం టున్నారు. మేడాకు టికెట్ లభించకపోవడంతో రాజం పేట, నందలూరు, వీరబల్లి, ఒంటిమిట్ట, సుండుపల్లి ప్రాం తాలకు చెందిన 600 వందల మందికిపైగా అనుచరులు టిడిపి ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ సమక్షంలో టిడిపిలో చేరడం తెలిసిందే. మేడా సోదరుడు మేడా రఘునాథరెడ్డికి రాజ్యసభ టికెట్ ఇచ్చినప్పటికీ వ్యతిరేకత ముంచెత్తుతోంది. టిడిపి అసెంబ్లీ ఇన్‌ఛార్జి బత్యాలకు టికెట్ లభించని నేప థ్యంలో తీవ్ర అసంతృప్తి వ్యక్తమవుతోంది. ఐదేళ్లపాటు నియో జకవర్గ బాధ్యతలు చూసిన నాయకునికి నిరాదరించడం పట్ల విస్మయం వ్యక్తమవుతోంది.

జిల్లా కేంద్రం ఏర్పాటులో వైఫల్యం

రాజంపేట పార్లమెంట్ స్థానాన్ని జిల్లా కేంద్రంగా మారుస్తామన్న జగన్ హామీ అమలులో విఫలం కావడం తీవ్ర వ్యతిరేకత వ్యక్తమవుతోంది. రెండేళ్ల కిందట జిల్లా కేంద్రాలు ఏర్పాటు సమయంలోనే అధికార వైసిపి కార్పొరేటర్లు స్వచ్ఛందంగా రాజీనామాలకు సిద్ధపడడం, తీవ్ర నిరసన వ్యక్తం చేసిన సంగతి తెలిసిందే. ప్రతిపక్ష, తటస్థ ఓటర్లలో ఎలాంటి మన:స్థితి ఉంటుందో ఆలోచించుకోవాల్సి ఉంది. రాజంపేటకు ఇవ్వాల్సిన మెడికల్ కళాశాలను ఇతర ప్రాంతానికి తరలించడం ముళ్లుగా మారి ప్రజానీకాన్ని గుచ్చుతోంది. జిల్లా కేంద్రాన్ని ఏర్పాటు అంశం ఎజెండా మారింది. టిడిపి అధినేత చంద్రబాబు ఇటీవలి పర్యటనలో రాజంపేటను జిల్లా కేంద్రంగా మారుస్తామని పేర్కొనడం నమ్మశక్యం కావడం లేదనే వాదన వినిపిస్తోంది.

4న 'మన ఆర్థిక పరిస్థితి-భవిష్యత్తు'పై సదస్సు

ప్రజాశక్తి - కడప అర్బన్

కడప సిటిజన్స్ ఫోరం ఆధ్వర్యంలో మే 4న సాయంత్రం 5 గంటలకు ఐఎంఎ హాల్‌లో 'మన ఆర్థిక పరిస్థితి-భవిష్యత్తు' అనే అంశం పైన సదస్సు నిర్వహిస్తున్నట్లు నాయకులు డాక్టర్ సి.ఓబుల్ రెడ్డి, బి.లక్ష్మి రాజా పేర్కొన్నారు. ఆదివారం ప్రెస్‌క్లబ్‌లో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సదస్సుకు ముఖ్య అతిథులుగా పరకాల ప్రభాకర్ ప్రముఖ ఆర్థికవేత్త విశ్లేషకులు ప్రధాన వక్తగా విచ్చేస్తారని పేర్కొన్నారు. దేశం వెలిగిపోతుంది, పేదరికం తగ్గిపోయింది అంటున్న దానిలో వాస్తవం వెలికితీయటానికి ఈ సదస్సు నిర్వహిస్తున్నారని తెలిపారు. ప్రముఖ ఆర్థిక విశ్లేషకులు పరకాల ప్రభాకర్ ద్వారా అన్ని అంశాలను కూలంకుషంగా తెలియజేయటానికి, అలాగే హాజరైన వారి ప్రశ్నలకు సమాధానం ఇస్తారని పేర్కొన్నారు. సదస్సుకు మేధావులు, ఉపాధ్యాయులు, ఉద్యోగులు, బ్యాంకింగ్, పోస్టల్, బిఎస్ఎన్ఎల్, ఎల్ఐసి, ప్రజా, కార్మిక సంఘాలు, ప్రజలు అత్యధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని పిలుపు నిచ్చారు. సమావేశంలో నాయకులు లెనిన్ ప్రసాద్, భాస్కర్, శివరాం, గౌతం, శ్రీనివాసులు రెడ్డి, మనోహర్ పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న డాక్టర్ ఓబుల్ రెడ్డి, లక్ష్మీరాజా

ఓటమికి చివరి మెట్టు వైసిపి మేనిఫెస్టో

- మాజీ ఎంఎల్‌సి రామచంద్రయ్య

ప్రజాశక్తి - కడప అర్బన్

సిఎం జగన్‌మోహన్‌రెడ్డి విడుదల చేసిన మేనిఫెస్టో ఓటమికి చివరి మెట్టు అని మాజీ ఎంఎల్‌సి రామచంద్రయ్య పేర్కొన్నారు. ఆదివారం ఎన్‌జిఒ కాలనీలో ఉన్న సిఆర్‌సి కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాటాడుతూ జగన్ ప్రజలను ఫూల్స్ చేస్తున్నారని తెలిపారు. దశ, దిశా లేని మేనిఫెస్టో, కొత్త హామీలు లేవని చెప్పారు. దీన్ని సొంత పార్టీ నేతలే వ్యతిరేకిస్తున్నారని పేర్కొ న్నారు. కొత్తపథకాలు ఉంటాయని ఆశించారని తెలిపారు. 2014లో దశల వారీగా మద్యపాన నిషేధం చేసి ఓట్లు అడుగు తానని చెప్పిన సిఎం జగన్ ప్రజలకు ఏమి సమాధానం చెబు తారని ప్రశ్నించారు. ఇప్పుడు మద్యపాన నిషేధ ప్రస్తావన లేదని పేర్కొన్నారు. రాష్ట్రానికి జీవనాడి పోలవరాన్ని పూర్తి చేసిన పాపాన పోలేదని తెలిపారు. 2019 మేనిఫెస్టోలో పెట్టిన అంశాలు ప్రస్తుతం లేవని పేర్కొన్నారు. వ్యవసాయ రంగ ప్రస్తావన లేదన్నారు. ఇరిగేషన్ ప్రాజెక్ట్‌లపై నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే వ్యవసాయ రంగాన్ని ఏమి అభివృద్ధి చేస్తారని తెలిపారు. కేంద్రం మెడలు వంచి ప్రత్యేక హోదా రాష్ట్రానికి సాధిస్తామన్నారు, చివరకు జగన్ మెడ కేంద్రం ముందు వంచారని పేర్కొన్నారు. పార్లమెంట్‌లో ఒక్క సభ్యుడైనా ప్రస్తావన చేశారా అని ప్రశ్నించారు. ప్రతీసారీ మోసం చేసి గెలవలేరని చెప్పారు. నిరుద్యోగం దేశంలో రాష్ట్రం మొదటి స్థానంలో ఉందని తెలిపారు. లెక్కలు, గణాంకాలకు రాని సహజ వనరుల దోపిడీ ఎక్కవగా ఉందన్నారు. ఎన్‌డిఎ కూటమి ప్రకటించిన ఆరు గ్యారంటీలు ప్రజలకు లబ్ది చేకూ్చ పథకాలని పేర్కొన్నారు. ప్రభుత్వానికి రావాల్సిన ఆదాయం వైసిపి నేతలే దోచుకుంటుంటే రాష్ట్రం ఎలా అభివృది చెందుతుందని ప్రశ్నించారు. ఎన్‌డిఎ కూటమి విజయం ఖాయమని చెప్పారు.

మీడియా సమావేశంలో మాట్లాడుతున్న రామచంద్రయ్య

మేనిఫెస్టోతో అన్ని వర్గాలకూ లబ్ధి

- వైసిపి జిల్లా అధ్యక్షులు సురేష్ బాబు

ప్రజాశక్తి - కడప

అన్ని వర్గాల ప్రజలకు, మహిళలకు ఎంతో మేలు, లబ్ధి చేకూర్చే మేనిఫెస్టో వైసిపిది అని వైసిపి కడప జిల్లా అధ్యక్షులు, కడప, రాజంపేట పార్లమెంట్‌ల రీజినల్ కో-ఆర్డినేటర్ కె.సురేష్ బాబు అన్నారు. ఆదివారం సాయంత్రం తన క్యాంపు కార్యాలయంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో వైసిపి ఎన్నికల మేనిఫెస్టోను విడుదల చేశారు. ఈ సందర్భంగా సురేష్ బాబు మాట్లాడుతూ పాత పథకాలు కొనసాగింపు, విస్తరణతో జగన్మోహన్ రెడ్డి 2024 ఎన్నికల మేనిఫెస్టోను ప్రకటించారన్నారు. విజన్ లేని వ్యక్తి చంద్రబాబు నాయుడు అని విమర్శించారు. 2014 ఎన్నికల్లో చంద్రబాబు నాయుడు 600 హామీలను ఇచ్చి అందులో ఏ ఒక్క హామీని కూడా నెరవేర్చలేదన్నాడు. 2019 ఎన్నికల్లో వైయస్ జగన్మోహన్ రెడ్డి ఇచ్చిన ఎన్నికల మేనిఫెస్టో లో 99 శాతం హామీలన్నీ నెరవేర్చారన్నారు. జగన్మోహన్ రెడ్డిని ఎదుర్కోలేక 2024 ఎన్నికల్లో చంద్రబాబు నాయుడు మహాకూటమిగా ఏర్పడి పోరాడుకున్నారన్నారు. ఎన్నికల్లో వైసిపిని గెలిపించి తిరిగి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని ముఖ్యమంత్రిని చేయాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. విలేకరుల సమావేశంలో కార్పొరేటర్లు సూర్యనారాయణ, రామ లక్ష్మణ్ రెడ్డి, మల్లికార్జున, మాజీ కార్పొరేటర్లు, డివిజన్ ఇన్‌ఛార్జులు పాల్గొన్నారు.

మేనిఫెస్టోను విడుదల చేస్తున్న సురేష్‌బాబు, నాయకులు

కాంగ్రెస్ పార్టీలో భారీగా చేరికలు

అఫ్జల్‌ఖాన్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరిన కుటుంబాలు

ప్రజాశక్తి - కడప

కడప అసెంబ్లీ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి అఫ్జల్ అలీ ఖాన్ ఆధ్వర్యంలో ఆదివారం స్థానిక రామకృష్ణ నగర్‌లో కాంగ్రెస్ పార్టీలో భారీగా ప్రజలు, స్థానిక కుటుంబాల వారు చేరారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి మాట్లాడుతూ భారతదేశం అంతటా కాంగ్రెస్ పార్టీ పవనాలు వీస్తున్నాయని పేర్కొన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోనూ కాంగ్రెస్ పార్టీ బలపడుతుందని, ఇందుకు ప్రజలు స్వచ్ఛందంగా పార్టీలో చేరడమే ఉదాహరణగా పేర్కొన్నారు. పిసిసి అధ్యక్షురాలుగా షర్మిల బాధ్యతలు చేపట్టిన నాటి నుండి కాంగ్రెస్ పార్టీ విజయ పథంలో నడుస్తుందని తెలిపారు. కాంగ్రెస్ పార్టీకి ప్రజలు పూర్తిగా మద్దతు తెలిపాలని, ఎంపీగా షర్మిలను, ఎమ్మెల్యేగా తనను హస్తం గుర్తుకు ఓటేసి అభ్యర్థులను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, ప్రజలు విరివిగా పాల్గొన్నారు.

ఎంసిసి ఉల్లంఘనలపై తెలియజేయండి

కడప : సార్వత్రిక ఎన్నికల నిర్వహణకు సంబంధించి ఓటర్లను మభ్యపెట్టే చర్యలతో పాటు ఎంసిసి (మోడల్ కోడ్ కాండక్ట్), ఎన్నికల కమిషన్ నిబంధనల ఉల్లంఘన తదితర అంశాలపె వెంటనే తమదృష్టికి తీసుకురావాలని జిల్లా ఎన్నికల సాధారణ పరిశీలకులు భానుదాస్ పాలవె ఆదివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. సార్వత్రిక ఎన్నికల నిర్వహణకు సంబంధించి బద్వేల్, జమ్మలమడుగు, ప్రొద్దుటూరు మైదుకూరు నియోజకవర్గాలలో పర్య వేక్షణ నిమిత్తం జిల్లాకు చేరుకున్న ఆయన ఆర్‌అండ్‌బి అతిథి గృహంలోని ఎఫ్.3 లో ప్రతి రోజు ఉదయం 8.30 గంటల నుండి 10.30 గంటల వరకు అందుబాటులో ఉంటామని, నేరుగా, లేదా సెల్ : 8712644924లో సంప్రదించాలని పేర్కొన్నారు. ఎన్నికల కమిషన్ నిబంధనల మేరకు ఎన్నికలను సజావుగా, ప్రశాంతంగా, పారదర్శకంగా నిర్వహించేందుకు ప్రతి ఒక్కరూ బాధ్యత తీసుకోవాలన్నారు. ఎన్నికల నిబంధనలను ఉల్లంఘించే చర్యలపై సమాచారం అందినా, నగదు, బంగారం, మద్యం తదితర ఓటర్లను మభ్యపెట్టే వస్తువుల పంపిణీ జరిగినా, అక్రమంగా రవాణా జరిగినా, ఫిర్యాదు చేయవచ్చని వారు తెలిపారు.

అనాథ వృద్ధుడికి అంత్యక్రియలు

వల్లూరు : మండల పరిధిలోని గంగాయపల్లి గ్రామంలో నివాసం ఉంటున్న మునిస్వామి అనే వృద్ధుడు ఎండ తీవ్రత ఎక్కువగా ఉండడంతో ఆదివారం మృతి చెందాడు. మృతుడు వల్లూరు బస్టాండ్‌లో బిక్షాటన చేసు కుంటూ జీవనం సాగించేవాడు. మృతుడికి బంధువులు ఎవరు లేరు. అభి చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ విజయ్‌బాబు అనాథ వృద్ధుడికి స్నానం చేయించి సంప్రదాయ పద్ధతిలో అంత్యక్రి యలు నిర్వహించారు. కార్యక్రమంలో గ్రామ యువకులు దర్శ వెంకట సుబ్బ రాయుడు, వెంకటసుబ్బారెడ్డి, చక్రి పాల్గొన్నారు.

కాంగ్రెస్‌తోనే రాష్ట్ర అభివృద్ధి

పోరుమామిళ్ల : కాంగ్రెస్ పార్టీతోనే దేశ, రాష్ట్ర సమగ్రాభివృద్ధి సాధ్యమని, రానున్న ఎన్నికల్లో హస్తం గుర్తుకు ఓటు వేసి కడప ఎంపీ షర్మిల, బద్వేల్ నియోజకవర్గ అభ్యర్థి విజయ జ్యోతికి అవకాశం కల్పించాలని మైనారిటీ సెల్ జిల్లా అధ్యక్షుడు డాక్టర్ అన్వర్ కోరారు. ఆదివారం ఉదయం మండలంలోని సంచర్ల గ్రామ పంచాయతీ పరిధిలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హస్తం గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని, ప్రభుత్వం తరపున అన్ని విధాలుగా నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేస్తారని తెలిపారు. పదేళ్ల బిజెపి పాలనలో దేశంలో అభివృద్ధి మాటే లేకుండా పోయిందని, సంక్షేమ పథకాలు కనుమరుగయ్యాయన్నారు. కార్పొరేట్ శక్తుల కోసమే బిజెపి పని చేసిందని పేర్కొన్నారు. బిజెపి, వైసిపి పేద, మధ్య తరగతి ప్రజల సంక్షేమాన్ని పూర్తిగా విస్మరించిందని, సంక్షేమమనే మాటే మరిచారని ఆరోపించారు. కార్యక్రమంలో సిపిఐ నాయ కులు పిడుగు మస్తాన్, సిపిఎం నాయకులు వీరయ్య, కార్యకర్తలు పాల్గొన్నారు.

మేడేను జయప్రదం..

(మొదటిపేజీ తరువాయి) విధులు, సమస్యలు పట్టించుకున్న పాపాన పోలేదని చెప్పారు. మేడే స్ఫూర్తితో సిఐటియు ముందుకు వెళుతుందన్నారు. మే ఒకటవ తేదీ మేడే సందర్భంగా నగరంలో కార్పొరేషన్ కార్యాలయం నుంచి సాయంత్రం 5 గంటకు ర్యాలీ ప్రారంభమవుతుందన్నారు. అక్కడి నుంచి పాత బస్టాండ్ వరకు ర్యాలీ కొనసాగి అక్కడ బహిరంగ సభ ఉంటుందని పేర్కొన్నారు. ఉద్యోగ, ఉపాధ్యాయ,కార్మిక సంఘాలు పెద్దఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని పిలుపు నిచ్చారు. మేడే వేడుకలకు ఎన్నికల కమిషన్ అనుమతి ఉందన్నారు. సమావేశంలో సిఐటియు నగర ప్రధాన కార్యదర్శి వెంకటసుబ్బయ్య, కోశాధికారి లక్ష్మిదేవి పాల్గొన్నారు.

తాగుడుకు బానిసై వ్యక్తి ఆత్మహత్య

ప్రజాశక్తి-కలకడ

తాగుడుకు బానిసై వ్యక్తి మృతి చెందిన సంఘటన మండలంలో జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల మేరకు.. మండలంలోని బాటవారిపల్లి పంచాయతీ గరడప్ప గారి పల్లెకు చెందిన సుబ్బన్న కుమారుడు వెంకటేశ్వర్లు(48) తనకున్న అప్పుల బాధలను తట్టుకోలేక మద్యం సేవించడానికి బానిసైనట్లు తెలిపారు. ఈ క్రమంలో ప్రతిరో జూ మద్యం సేవించి ఇంటికి వస్తున్నట్లు గుర్తించిన కుటుంబ సభ్యులు అతనిని మందలించినట్లు తెలిపారు.కుటుంబ సభ్యులు మందలించడంపై మనస్థాపానికి గురైన వెంకటేశ్వర్లు శనివారం రాత్రి గడ్డికి వేసే పురుగుల మందు ను సేవించినట్లు తెలిపారు. కుటుంబ సభ్యులు గుర్తించి కలకడ 108 వాహనం ద్వారా చికిత్స నిమిత్తం పీలేరు ప్రభుత్వ ఆస్పత్రికి తరలించినట్లు తెలిపారు.అక్కడ నుంచి మెరుగైన వైద్య సేవల కోసం తిరుపతి రుయా ఆసుపత్రికి తరలించగా, అక్కడ నుండి తిరుపతిలోని స్విమ్స్‌కు తరలించి వైద్య సేవలు అందిస్తుండగా చికిత్స పొందుతూ మృతి చెందినట్లు తెలిపారు.ఈ ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు హెడ్ కానిస్టేబుల్ కంబెల్ల రమేష్‌కుమార్ తెలిపారు. మృతుడికి భార్య, కుమారుడు కుమార్తె ఉన్నట్లు తెలిపారు.

వ్యక్తి అదృశ్యంపై కేసు నమోదు

ప్రజాశక్తి - ముద్దనూరు

మండలంలోని తిమ్మాపురం గ్రామానికి చెందిన భీమిచెర్ల గంగాధర్‌రెడ్డి అదృశ్యమైనట్లు తండ్రి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు సిఐ దస్తగిరి తెలిపారు. సిఐ మాట్లాడుతూ గంగాధర్‌రెడ్డి మార్చి 28న కోవెలకుంట్లలో ఉన్న బంధువుల ఇంటికి వెళ్లాడని, ఒక్క రోజు ఇంట్లో ఉన్నాడని, మరుసటి రోజు 29న ఉదయం స్వగ్రామానికి వచ్చేందుకు కోవెలకుంట్ల ఆర్టీసీ బస్టాండుకు వచ్చాడని తెలిపారు. నెల రోజులైన ఇంటికి రాకపోవడంతో గంగాధర్‌రెడ్డి తండ్రి ప్రభాకర్‌రెడ్డి ఆదివారం ఫిర్యాదు చేశాడు. ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు సిఐ తెలిపారు.

కారు ఢీకొని రైతు దుర్మరణం

ప్రజాశక్తి-మదనపల్లి

కారు ఢీకొని రైతు దుర్మరణం చెందిన ఘటన ఆదివారం మదనపల్లిలో చోటు చేసుకుంది.తాలూకా పోలీసుల కథనం మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. సత్యసాయి జిల్లా, కొక్కంటి సమీపంలోని సామల గొందికి చెందిన నాగినేని నారాయణప్ప నాయుడు(53) వ్యవసాయం చేసుకుని భార్య అనితమ్మ కొడుకు హరీష్ కుమార్తె సుహాసినిలను పోషించుకుంటున్నాడని తెలిపారు. బతుకుదెరువు నిమిత్తం మదనపల్లికి వలస వచ్చారని అన్నారు. స్థానిక బెంగళూరు రోడ్డులోని వేంపల్లి క్రాస్‌లో అద్దె ఇంటిలో ఉంటూ హోటల్ నిర్వహిస్తున్నాడని చెప్పారు. హోటల్‌కు సరుకులు తీసుకురావడానికి మదనపల్లి పట్టణంలోకి ద్విచక్ర వాహనంలో వచ్చి కూరగాయలు తీసుకొని వెళుతుండగా మార్గమధ్యంలోని బెంగళూరు రోడ్డు చిప్పిలి డైరీవద్ద కారు వెనకనుంచి వేగంగా వెళ్లి బైకును ఢీకొట్టిందని అన్నారు. ఈ ప్రమాదంలో నారాయణప్పనాయుడు తీవ్రంగా గాయపడి కల్వర్టు కిందికి పోయి 20 అడుగుల లోతులో పడినట్లు తెలిపారు. తీవ్రంగా గాయపడిన క్షతగాత్రున్ని స్థానికులు వెంటనే జిల్లా ఆస్పత్రికి తరలించారని అన్నారు. ప్రథమ చికిత్స అందించిన వైద్యులు రైతు పరిస్థితి విషమించడంతో వెంటనే తిరుపతి రుయాకు వెళ్లాలని రెఫర్ చేశారని, . బాధితున్ని రుయాకు తరలిస్తుండగా మార్గమధ్యలోనే మృతి చెందినట్లు తెలిపారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సిఐ ఎన్.శేఖర్, ఎస్ఐ వెంకటేష్, రవికుమార్ తెలిపారు. కారు డ్రైవర్ పరారయ్యాడని త్వరలోనే నిందితుడిని పట్టుకుని అరెస్టు చేస్తామని తెలిపారు.

నిరుద్యోగులను మోసం చేసిన జగన్

ప్రజాశక్తి-పుల్లంపేట

మండల పరిధిలోని రామసముద్రం పంచాయతీలోని రైల్వేకోడూరు టిడిపి ఇన్‌ఛార్జి ముక్కా రూపానందరెడ్డి సతీమణి వరలక్ష్మి ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. సూపర్ సిక్స్ పథకాలపై ఓటర్లకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమం మాదినేనివారిపల్లి, రామసముద్రం దళితవాడ, అరుంధతివాడ, కాపుపల్లి, కొండంపల్లి, కొటాలపల్లి, పివిజి పల్లె, అగ్రహారం, రంపవారిపల్లి, భాషావాండ్లపల్లి, కొమ్మనపల్లి ప్రచారం చేశారు. ఈ సందర్భంగా వరలక్ష్మి మాట్లాడుతూ రైల్వేకోడూరు కూటమి అభ్యర్థిగా పోటీ చేస్తున్న అరవ శ్రీధర్‌ను గెలిపించాలని ఓటర్లను కోరారు. మహిళలకి ఉచిత బస్సు ప్రయాణం, మూడు ఉచిత గ్యాస్ సిలిండర్లు వంటి పథకాలపై అవగాహన కల్పించారు. ప్రతి ఏటా జనవరి 1న జాబ్ క్యాలెండర్ అంటూ అబద్దాలు పలికిన సీఎం జగన్ నిరుద్యోగుల్ని మోసం చేశారని కూటమి అభ్యర్థి ఆరోపించారు. యువతకు ప్రభుత్వ ఉద్యోగాల నోటిఫికేషన్ లేక రాష్ట్రానికి కొత్త పరిశ్రమలు రాక స్వయం ఉపాధికి ప్రభుత్వం నుంచి సహకారం లేక యువత భవిష్యత్తు ప్రశ్నార్థకంగా మారిందని అన్నారు. ఉపాధి ఉద్యోగాలు లేక రాష్ట్రంలో గత మూడేళ్లలో చాలామంది యువత ఆత్మహత్యలకు పాల్పడ్డారని అన్నారు. గత ఎన్నికల ముందు అనేక మోసపూరిత వాగ్దానాలతో అధికారంలోకి వచ్చిన వైసిపి ప్రభుత్వం ఈ ఐదేళ్ల కాలంలో ప్రజలపై అనేక భారాలు మోపి ఇబ్బందులకు గురి చేసిందని తెలిపారు. నవరత్నాల పేరుతో జనాన్ని వంచించారని అన్నారు. మహిళలకు అన్ని రంగాల్లో అత్యధిక ప్రాధాన్యత నిచ్చేది టిడిపినేని తెలిపారు. ఆడపడుచులకు స్వతంత్ర ప్రతిపత్తి తో కూడిన సమజీవనం

ఇంటింటి ప్రచారం నిర్వహిస్తున్న ముక్కా వరలక్ష్మి, కూటమినాయకులు

కలిగించాలన్నదే టిడిపి ఆశయమని అన్నారు. ఎన్‌టిఆర్ విద్య ఉద్యోగాల్లో మహిళలకు రిజర్వేషన్లు కల్పించడం మొదలు స్వయం సహాయక సంఘాలకు కూడా ఎంతో మేలు చేశారని చెప్పారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కార్యదర్శి నాగోతు రమేష్‌నాయుడు, ఉమ్మడి జనసేన అభ్యర్థి ఆరవశ్రీధర్, జనసేన నాయకులు తాతంశెట్టి నాగేంద్ర, పసుపులేటి వెంకటరమణ, గండికోట రామకృష్ణ, టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహణ కార్యదర్శి కస్తూరి విశ్వనాథ నాయుడు, నియోజకవర్గ అబ్జర్వర్ హేమాంబరధర రావు, పంతగాని నరసింహ ప్రసాద్, రైల్వే కోడూరు మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ నేలపాటి రామచంద్రయ్య నాయుడు, పుల్లంపేట పార్టీ అధ్యక్షులు ఆర్.సుధాకర్ నాయుడు, మాజీ అధ్యక్షులు లింగుట్ల వెంకటరమణ నాయుడు, కృష్ణమ నాయుడు, చంద్రశేఖర్ నాయుడు, శివాజీ, ప్రేమ్ కుమార్, టిడిపి, జనసేన నాయకులు పాల్గొన్నారు.

పిచ్చికుక్క వీరంగం : నలుగురికి గాయాలు

ప్రజాశక్తి-నిమ్మనపల్లె

గాయపడిన వెంకటరమణారెడ్డి

పిచ్చికుక్క వీరంగం సృష్టించి నలుగురు వ్యక్తులను, పశువులను సైతం గాయపరిచిన సంఘటన ఆదివారం నిమ్మనపల్లె మండలంలో జరిగింది. కొండయ్యగారి పల్లె పంచాయతీ గుడ్రెడ్డి గారి పల్లెలో ఆదివారం ఓ పిచ్చి కుక్క అకస్మాత్తుగా గ్రామంలోకి వచ్చి కనిపించిన వారి అందరిని కరిచేందుకు ప్రయత్నించింది. ఈ క్రమంలో స్థానికుడైన వెంకటరమణారెడ్డి (65), ని కరచి తీవ్రంగా గాయపరిచింది. రైతు శ్రీనివాసులకు చెందిన నాలుగు పశువులను సైతం కరిచింది. అక్కడినుంచి తరిమికొట్టగా ముష్టురు పంచాయతీ ఎర్రప్పగారి పల్లెకు చేరుకుని రోడ్డుపై ఉన్న వారి అందరిపై దాడి చేసి కరిచింది. ఈ దాడిలో స్థానికులైన ఉపాధి హామీ ఫీల్డ్ అసిస్టెంట్ శంకరప్ప, రాధాకృష్ణ, బాలిక పూజశ్రీ తీవ్రంగా గాయపడ్డారు. స్థానికులు అందరూ పిచ్చి కుక్కను తరిమికొట్టారు. వెంకటరమణారెడ్డి తీవ్రంగా గాయపడగా అనంతరం బాధితులను స్థానికులు 108 అంబులెన్స్ వాహనంలో మదనపల్లి ప్రభుత్వ జిల్లా ఆస్పత్రికి తరలించారు. చికిత్సల అనంతరం బాధితులు కోలుకుంటున్నారు.

ఇండియా వేదిక అభ్యర్థిని గెలిపించండి

- సిపిఎం అన్నమయ్య జిల్లా కార్యదర్శి శ్రీనివాసులు

ప్రజాశక్తి-రామసముద్రం

రానున్న సార్వత్రిక ఎన్నికల్లో ఇండియా వేదిక అభ్యర్థులు గెలిపించాలని, మతతత్వ బిజెపిని ఓడించి దేశ సమగ్రతను కాపాడాలని సిపిఎం జిల్లా కార్యదర్శి శ్రీనివాసులు పేర్కొన్నారు. ఆదివారం ఇండియా వేదిక మదనపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి మల్లెల పవన్‌కుమార్ రెడ్డిని గెలిపించాలని కోరారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఇండియా వేదికతోనే దేశం అభివృద్ధి చెందుతుందని అన్నారు. మతతత్వ బిజెపిని దానిని బలపరిచే పార్టీలను ప్రజలు ఓడించాలన్నారు. ప్రతి ఇంటికి వెళ్లి ఇండియా వేదిక ప్రజల కోసం ముద్రించిన సంక్షేమ కార్యక్రమాలతో ఉన్న కరపత్రాలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో జిల్లా సిపిఎం నాయకులు

ఎన్నికల ప్రచారంలో సిపిఎం జిల్లా కార్యదర్శి శ్రీనివాసులు

హరింద్రనాథ్‌శర్మ , కాంగ్రెస్ శ్రేణులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

మైనార్టీల సంక్షేమం జగన్‌తోనే సాధ్యం

ప్రజాశక్తి-వాల్మీకిపురం

రాష్ట్రంలోని మైనార్టీల సంక్షేమం జగన్మోహన్ రెడ్డితోనే సాధ్యం అని వైసిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎస్ఎస్ బాజీ అన్నారు. ఆదివారం స్థానిక వైసిపి కార్యాలయంలో పీలేరు ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డితో కలసి విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 2024 ఎన్నికలు ధర్మానికి అధర్మానికి మధ్య జరుగుతున్న యుద్ధం అన్నారు. కూటమితో రాష్ట్రంలో ప్రశాంతంగా ఉన్నటువంటి ఆంధ్ర ప్రజల మధ్య చిచ్చు పెట్టే విధంగా ఉందని, హిందూ ముస్లింల మధ్య ప్రశాంత వాతావరణం చెడగొట్టే మతతత్వ పార్టీలకు మైనారిటీ సోదరులు మద్దతు ఇవ్వరని, ఇప్పుడు పోటీ చేస్తున్న నల్లరి కిషోర్ కుమార్ రెడ్డి, నల్లారి కిరణ్ కుమార్ రెడ్డి ఇద్దరూ 2014లో చంద్రబాబు నాయుడు వీళ్ళను ఎర్రచందనం దొంగలు అన్న మాటలు పీలేరు నియోజకవర్గ ప్రజలు మర్చిపోలేదన్నారు. జగన్మోహన్ రెడ్డి మైనార్టీలకు 7 ఎమ్మెల్యే సీట్లు ఇస్తే, చంద్రబాబు నాయుడు కేవలం మూడు సీట్లకు మాత్రమే పరిమితం చేశాడని, దీని మీద మైనారిటీ సోదరుల ఆలోచన చేయాలన్నారు. వైసిపి అభ్యర్థులు అయిన ఎంపీ అభ్యర్థి పెద్దిరెడ్డి మిథున్ రెడ్డి, ఎమ్మెల్యే అభ్యర్థి చింతల రామచంద్ర రెడ్డిని అత్యంత మెజార్టీతో గెలిపించాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు. వైసిపికి అండగా నిలిచి మరల సిఎంగా జగన్‌ను చేసుకుందామని పిలుపునిచ్చారు. అనంతరం ఎమ్మెల్యే చింతల, రాష్ట్ర ప్రధాన కార్య దర్శి బాజీని సన్మానించారు. ఈ కార్యక్రమంలో రహమ తుల్లా, వజ్రాల అన్వర్, మహమ్మద్, నసీరుద్దీన్, రహీం, హర్ష, దావూద్, అల్తాఫ్, రఫీ, హనీఫ్, ఖాదర్ బాషా, వల్లి పాల్గొన్నారు.

ప్రశంసాపత్రం అందుకుంటున్న చరిత

గణితంలో అంతర్జాతీయ పోటీలకు ఆకుల చరిత

ప్రజాశక్తి-నందలూరు

నందలూరు మండలంలోని జ్ఞానదీప్తి ఆంగ్ల మాధ్యమ పాఠశాలలో ఏడవ తరగతి చదువుతున్న ఆకులు చరిత వేదిక్ మ్యాథమెటిక్స్‌లో అంతర్జాతీయ పోటీలకు ఎన్నికైనట్లు పాఠశాల కరస్పాండెంట్ అద్దంకి జానకినాథ్ పేర్కొన్నారు. 2023 మార్చి 10న విజయవాడలో జరిగిన రాష్ట్రస్థాయి పోటీలలో మొదటి బహుమతి అందుకని జాతీయ స్థాయికి ఎన్నిక అయ్యిందని అన్నారు. ఆదివారం హైదరాబాదులోని కూకట్‌పల్లి లోని, పిఎన్ఎం ఉన్నత పాఠశాలలో జరిగిన జాతీయ స్థాయి వేదిక్ మ్యాథమెటిక్స్ పోటీలలో పాల్గొని ద్వితీయ స్థానం కైవసం చేసుకుని అంతర్జాతీయ పోటీలకు ఎంపికైందన్నారు. 19 రాష్ట్రాల్లోని 117 మంది విద్యార్థులు వేదిక్ మ్యాథమెటిక్స్ పోటీలలో పాల్గొనగా అందులో ఆకుల చరిత ద్వితీయ స్థానం పొందడం గర్వకారణమని తెలిపారు. ఈ సందర్భంగా జ్ఞానదీప్తి పాఠశాల కరస్పాండెంట్ అద్దంకి జానకినాథ్, ప్రధానోపాధ్యాయురాలు నిడిగింటి లక్ష్మమ్మ, ఉపాధ్యాయులు హర్షం వ్యక్తం చేశారు.

మొక్కను నాటుతున్న ఆరో రాఘవేంద్ర

ఓటింగ్ మొక్కను నాటిన ఆర్‌ఒ

ప్రజాశక్తి-తంబళ్లపల్లి

ఓటర్లు అవగాహన కార్యక్రమంలో భాగంగా తంబళ్లపల్లి అసెంబ్లీ నియోజక వర్గ ఎన్నికల అధికారి రాఘవేంద్ర కార్యాలయ ఆవరణలో ఓటింగ్ చెట్టును నాటారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చెట్టును నాటితే దాని ఫలాలను ఏ విధంగా ప్రజలు పొందుతారో అదే విధంగా ప్రజలందరూ తమ ఓటు హక్కును ఉపయోగించుకోవాలని అన్నారు. ప్రజా స్వామ్యం ఫలాలు ప్రజలందరూ అనుభవించడానికి అవకాశం ఏర్పడుతుందన్నారు. అంతేకాక గత ఎన్నికలలో నియోజకవర్గ ఓటింగ్ 75శాతం కాగా ఈసారి అంతకన్నా ఎక్కువ శాతం ఓటింగ్ జరపాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు తెలి పారు. కార్యక్రమంలో ఎఆర్‌ఒ బ్రహ్మయ్య, తహశీల్దార్లు శ్రేదేవి, శ్రీనివాసులు శ్రీధర్, ఈశ్వరమ్మ, రమేష్‌బాబు పాల్గొన్నారు.

అభివృద్ధి కోసం ఆశీర్వదించండి

ప్రజాశక్తి -రామసముద్రం

మదనపల్లి అసెంబ్లీ టిడిపి అభ్యర్థి షాజహాన్‌బాషా ఆదివారం ఆర్.నడుంపల్లి పంచాయతీలో టిడిపి మండల పార్టీ అధ్యక్షుడు విజయ్‌కుమార్‌గౌడ్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు.ఇంటింటా తిరిగి కరపత్రాలు పంచి ఆరు గ్యారెంటీ లపై మహిళలకు, వృద్ధులకు, రైతులకు, నిరుద్యోగులకు అవగాహన కల్పించారు. 2024లో ఈసారి వచ్చేది కూటమి ప్రభుత్వమేనని కూటమి అభ్యర్థులను బలపంచాలని కోరారు. ఆంధ్రప్రదేశ్ అభివృద్ధిలో నడవాంటే చంద్రబాబు ముఖ్యమంత్రి కావాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. కార్యక్రమంలో సీనియర్ నాయకులు నారాయణరెడ్డి, కృష్ణంరాజు, మాజీ జడ్‌పిటిసి శివశంకర్, చిన్నుస్వామి, రాజేష్ స్వామి, డాక్టర్ శివకుమార్ రెడ్డి, నారి స్వామి, ఎల్ శివ, పాలకోవా రమణ, కోవా కృష్ణమూర్తి, తిమ్మప్ప, ఇలియాజ్ ,టేకుపల్లి రామ్మూర్తి, కమ్మవారిపల్లె రెడ్డప్ప నాయుడు, వికాస్, హోటల్ శ్రీనివాసులు, రంగాని వెంకటేష్, మిట్టపల్లి నాగరాజా అల్తాఫ్ రమేష్ మట్లవారిపల్లి కృష్ణప్ప నారేపల్లి శ్రీనివాసులు, బిజెపి సీనియర్ నాయకులు కృష్ణమూర్తి, కమ్మవారిపల్లి ఆనంద్, వెంకటేష్ జనసేన నాయకులు చంద్రశేఖర్, విశ్వనాథ్ పాల్గొన్నారు.

ముమ్మరంగా పార్టీల ప్రచారాలు

ఎన్నికల ప్రచారంలో కాంగ్రెస్ నాయకులు

పుట్టిన గడ్డ రుణం తీర్చుకుంటా

ప్రజాశక్తి-రామసముద్రం

మదనపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా తనను గెలిపిస్తే ప్రజలకు సేవ చేసి నియోజకవర్గాన్ని అభివృద్ధి చేసి పుట్టినగడ్డ రుణం తీర్చుకుంటానని మల్లెల పవన్ కుమార్‌రెడ్డి పేర్కొన్నారు. ఆదివారం మండల పరిధిలోని పెద్ద కురప్పల్లి పంచాయతీలో ఇంటింటికి వెళ్లి ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు.ఎమ్మెల్యే అభ్యర్థిగా తనను, రాజంపేట ఎంపీ అభ్యర్థిగా బషీర్‌కు మద్దతు ఇవ్వాలని కోరారు. అనంతరం మండల కేంద్రమైన రామసముద్రంలో రోడ్‌షో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్రంలో, రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావాల్సిన అవసరం ఉందని నొక్కి చెప్పారు. మదనపల్లె నియోజకవర్గం ప్రజలను అధికార పార్టీ మోసం చేసి అన్ని అర్హతలు ఉన్న మదనపల్లిని జిల్లా కేంద్రంగా ప్రకటించకపోవడం దురదృష్టకరమని వ్యాఖ్యానించారు. నాడు కేంద్రంలో ప్రతిపక్షంలో ఉన్న బిజెపి పది సంవత్సరాలు ఆంధ్ర రాష్ట్రానికి ప్రత్యేకహోదా కావాలని పార్లమెంటు సాక్షిగా చెప్పిందని అన్నారు. అధికారం రాగానే ఆంధ్ర రాష్ట్ర ప్రజలను మోసం చేసిందని మండిపడ్డారు. కాంగ్రెస్ పార్టీతో బడుగు బలహీన వర్గాల అభివృద్ధి జరుగుతుందని చెప్పారు. ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి అధికారం కట్టబెట్టి ఆశీర్వదించాలని ఓటర్లను అభ్యర్థించారు. కార్యక్రమంలో సిపిఐ మదనపల్లి నియోజకవర్గ కార్యదర్శి మురళి, సిపిఎం సభ్యులు పోతుగాళ్ల శ్రీనివాసులు, కార్యవర్గ సభ్యుడురెడ్డి, మాలేనత్తం పంచాయతీ సర్పంచ్ శ్రీనాథ్ రెడ్డి, బాలురెడ్డి, మండల అధ్యక్షుడు ఖాదర్‌బాషా, నియోజ వర్గం రైతు సంఘం నాయకుడు గంగిరెడ్డి పాల్గొన్నారు.

పతి విజయానికి సతి ప్రచారం

ప్రజాశక్తి-తంబళ్లపల్లి

రాష్ట్ర భవిష్యత్తు కోసం జగన్‌మోహన్‌రెడ్డిని మళ్లీ ముఖ్యమంత్రిని చేసుకోవాలని, వైసిపిని గెలించుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఎమ్మెల్యే పెద్దిరెడ్డి ద్వారకనాథ్ సతీ మణి కవితమ్మ ఓటర్లను కోరారు. ఆదివారం పరస్తోపు గ్రామ పంచాయతీలో సర్పంచ్ పార్వతమ్మ, శ్రీనివాసులు ఆధ్వర్యంలో ఎన్నికల ప్రచారం ముమ్మరంగా ఎన్నికల ప్రచారం నిర్వహిం చారు. గడపగడపకూ సంక్షేమ పథకాలను గ్రామాలలో జరిగిన అభివృద్ధి అభివృద్ధి వివరించారు. రాజంపేట ఎంపీ అభ్యర్థిగా మిథున్‌రెడ్డి, ఎమ్మెల్యే అభ్యర్థిగా పెద్దిరెడ్డి ద్వారక నాథ్‌రెడ్డిలను గెలిపించాలని కోరారు.కార్యక్రమంలో మండల ప్రత్యేక ఆహ్వానితులు చిన్‌రెడ్డి, వైసిపి మండల కన్వీనర్ చౌడే శ్వర్, మండలాభివృద్ధి కమిటీ చైర్మన్ నారాయణరెడ్డి సింగల్ విండో చైర్మన్ భార్గవరెడ్డి, ఆర్‌బికె చైర్మన్ మల్‌రెడ్డి, నాయకులు శివారెడ్డి, కరీం, షాదిక్, జమాల్‌బాషా, కోటిరెడ్డి, అమర్నాథ్ రెడ్డి, చిన్న రెడ్డి పాల్గొన్నారు.

కూటమితోనే రాష్ట్రాభివృద్ధి :'నల్లారి'

ప్రజాశక్తి-గాలివీడు

మండలం నూలివీడు గ్రామంలో ఎన్‌డిఎ కూటమి ఆధర్వంలో ఎన్నికల ప్రచార ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కూటమి ఎంపీ అభ్యర్థి, రాయచోటి అసెంబ్లీ టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి రాంప్రసాద్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యే ద్వారకనాథ్‌రెడ్డిలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎమ్మెల్యే గడికోట శ్రీకాంత్‌రెడ్డి 15 సంవత్సరాలు పాలించిన ప్రజలకు చేసింది శూన్యమని అన్నారు. టిడిపి అధికారంలోకి వస్తే వెలిగల్లు నీటిని గాలివీడు మండలానికి అందించడానికి ప్రయత్నిస్తామని చెప్పారు. నాలుగు సార్లు శ్రీకాంత్ రెడ్డికి అవకాశం ఇచ్చారని ఒక్కసారి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డికి అవకాశం ఇచ్చి చూడాలని మాజీ ముఖ్య మంత్రి కిరణ్‌కుమార్‌రెడ్డి ప్రజలను కోరారు. అనంతరం రాంప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ నాలుగు సార్లు శ్రీకాంత్‌రెడ్డి ఎమ్మెల్యే చేస్తే గాలివీడుకు చేసింది ఏమీ లేదని మండిపడ్డారు. నూలివీడు గ్రామాన్ని మండల కేంద్రంగా ఏర్పాటు చేయడానికి తన వంతు కృషి చేస్తానని చెప్పారు. ఒక్కసారి అవకాశం ఇస్తే అభివృద్ధి అంటే ఏమిటో చేసిచూపిస్తానని హామీ ఇచ్చారు. చంద్రబాబు ముఖ్యమంత్రి అయితేనే రాష్ట్రం అభివృద్ధి చెందుతుందన్నారు. వచ్చే ఎన్నికల్లో టిడిపిని ఆదరించి గెలిపించాలని వారు కోరారు. కార్యక్రమంలో మండల నాయకులు, టిడిపి, జనసేన, కూటమి నాయకులు, కార్య కర్తలు పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న శ్రీకాంత్‌రెడ్డి

ప్రజా సంక్షేమమే లక్ష్యంగా వైసిపి మేనిఫెస్టో :'గడికోట'

ప్రజాశక్తి-రామాపురం

ప్రనజా సంక్షేమమే లక్ష్యంగా, పేదలను ఆర్థి కంగా బలోపేతం చేసేలా వైసిపి-2024 మేనిఫెస్టో రూపొందించబడిందని రాయచోటి ఎమ్మెల్యే గడికోట శ్రీకాంత్‌రెడ్డి, వైసిపి అధికార ప్రతినిధి రమేష్‌కుమార్‌రెడ్డిలు పేర్కొన్నారు. మండల పరిధిలోని రాచపల్లెలో ఏర్పాటు చేసిన మీడియా వారు మాట్లాడారు. ఇచ్చిన హామీలను, మాటను అమలు చేసి ప్రజలకు పూర్తి నమ్మకం కలిగించిన వ్యక్తి దేశంలో ఎవ రైనా ఉన్నారంటే అది సిఎం జగన్ మాత్రమేనని అన్నారు. 2014 ఎన్నికల్లో చంద్రబాబు 600 హామీలతో మేనిఫెస్టో విడుదల చేస్తే ఐదు శాతం హామీలను కూడా అమలు చేయలేదన్నారు. సుదీర్ఘ పాదయాత్ర చేసి ప్రజల స్థితిగతులును దగ్గరగా చూసి జగన్ రెండు పేజీల మేనిఫెస్టో ఇచ్చారని అన్నారు. ముఖ్యం గా మహిళల ఆర్థిక పరిస్థితుల మెరుగుదలకు అన్ని పథకా లను కొనసాగిస్తూ దాన్ని రెట్టింపు చేయడం మహి ళలలో చాలా ఉత్సాహం కనపడుతోందని అన్నారు. ప్రజ లకు ఇబ్బందులు, కష్టాలు ఎదు రైనప్పుడు ప్రభుత్వంలో ఉండి తప్పించుకోకూడదని, ఆర్థికంగా ఇంకా ఎక్కువ భారా లు పడ్డా కూడా సంక్షేమ పథకాలన్నింటినీ కూడా సిఎం కొనసాగించారని తెలిపారు. వైద్య ఆరోగ్యం పరంగా రాష్ట్రంలో 17 మెడికల్ కళాశాలలను మంజూరు చేశార న్నారు. విలేజ్ క్లినిక్, అర్బన్ హెల్త్ సెంటర్లు ఏర్పాటు, ప్రాథ మిక ఆరోగ్య కేంద్రాలను బలోపేతం చేయడం జరిగిం దన్నారు. రూ25 లక్షల వరకు ఆరోగ్య శ్రీ పథక పరిమితిని పెంచారని తెలిపారు. పేదల సొంతింటి కలను నెరవే ర్చారని, రాయచోటి నియోజక వర్గంలోనే 20 వేల పక్కా గృహాలు, 93 జగనన్న కాలనీలు నిర్మితమ వుతు న్నాయని తెలిపారు. ఇల్లు లేని ప్రభుత్వోద్యోగులకు వారి సొంత జిల్లా లోనే ఇళ్ల స్థలాలను ఇచ్చేందుకు హామీ ఇచ్చార న్నారు. అన్న మయ్య జిల్లాలో ఆరు నియోజకవర్గాలు ఉంటే.. మదన పల్లెకు వెళ్లినప్పుడు మదనపల్లెని జిల్లా కేంద్రం చేస్తామని, రాజంపేటకు వెళ్ళినప్పుడు రాజంపేటను జిల్లా కేంద్రం చేస్తామని చంద్రబాబు,లోకేష్‌లు మాట్లాడి ప్రజలను రెచ్చగొట్టే విధంగా ప్రజల మధ్య చిచ్చు పెడుతు న్నారని అన్నారు. తహశీల్దార్ స్థాయి ఉన్న రాయచోటిని ఏకంగా జిల్లా కేంద్రం చేసి కలెక్టర్, ఎస్‌పి కార్యాలయాలతో పాటు 95 ప్రధాన జిల్లా కార్యాలయాలు ఏర్పాటయ్యేలా చేయడం జరిగిందన్నారు. వైసిపి మేనిపెస్టో ప్రజలకు అత్యంత దగ్గరగా, ప్రీతిపా త్రమైనదని మాజీ ఎమ్మెల్యే రమేష్ కుమార్‌రెడ్డి అన్నారు. సూపర్ సిక్స్ పథకాల పేరుతో చంద్ర బాబు తీసుకొచ్చిన మేనిఫెస్టో వంచన చేసే మేని ఫెస్టోగా ఉందని అర్థమవుతోందన్నారు. ఈ సమా వేశంలో లక్కిరెడ్డి పల్లి ఎంపిపి సుదర్శన్‌రెడ్డి, రామాపురం జడ్‌పిటిసి మాసన వెంకటరమణ, మార్కెట్ కమిటీ చైర్మన్ విశ్వనా థరెడ్డి, మండల సర్పంచ్‌ల సంఘం అధ్యక్షులు నాగ భూషణ్‌రెడ్డి, రాచపల్లి సర్పంచ్ వెంకట్‌రెడ్డి, నాయకులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న రూపానందరెడ్డి

కార్యకర్తలకు అండగా ఉంటా :'ముక్కా'

రైల్వేకోడూరు: ఎన్‌డిఎ కూటమిలోని పార్టీల కార్యకర్తలకు తాను ఎల్లప్పుడూ అండగా ఉంటానని టిడిపి ఇన్‌ఛార్జి ముక్కా రూపానందరెడ్డి పేర్కొన్నారు. ఆదివారం విజయ కన్వెన్షన్‌లో టువీలర్ ఆటో అసోసియేషన్ అధ్యక్షులు ముద్దపాలు సభాపతి ఆధ్వర్యంలో సమావేశం నిర్వ హిం చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్య కర్తలకు ఎలాంటి అవసరం వచ్చిన తాను ముందుండి వారి సమ స్యలను పరిష్కరించేందుకు శక్తి వంచన లేకుండా కృషి చేసా నని అన్నారు.రాబోయే ఎన్నికలలో జనసేన పార్టీ అభ్యర్థి అరవ శ్రీధర్‌ను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని వారిని కోరారు. కార్యక్రమంలో ఎం.రామసుబ్బయ్య, జి.భానుప్ర కాష్, ఎం.సుబ్రహ్మణ్యం, ముత్యాలకిషోర్, ముని పెంచల్‌రెడ్డి, మాజీ ఎంపిపి తమ్మెద తిరుపాల్, ఉత్తరాది శివ, ఎం.వెంకటేష్, సి.నాగరాజ, రమణ, ఎం.సతీష్, రెడ్డి ప్రసాద్, యానదయ్య, నజీర్ పాల్గొన్నారు.

ఎన్నికల ప్రచారంలో ద్వారకనాథ్‌రెడ్డి

ఆదరించండి అభివృద్ధి చేసి చూపిస్తాం

తంబళ్లపల్లి ఎమ్మెల్యే ద్వారకనాథ్‌రెడ్డి, మదనపల్లి ఎమ్మెల్యే అభ్యర్థి నిస్సార్ అహ్మద్

రామసముద్రం : వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో అభివృద్ధి చేసి చూపిస్తామని తంబళపల్లి ఎమ్మెల్యే పెద్దిరెడ్డి ద్వారకనాథ్ రెడ్డి పేర్కొన్నారు. మండలంలోని రామసముద్రం పంచా యతీలో ఆదివారం ఎంపిపి కుసుమ కుమారి ఆధ్వర్యంలో తంబళపల్లి ఎమ్మెల్యే పెద్దిరెడ్డి ద్వారకనాథ్ రెడ్డి, మదనపల్లి నియోజకవర్గ వైసిపి అభ్యర్థి నిస్సార్ అహ్మద్ ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు. పార్టీ శ్రేణులు మేళతాలలు, డ్రమ్స్ , పూలతో ఘనస్వాగతం పలికారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ప్రజ లకు చేసిన సేవలే తనను, ఎంపీ మిథున్‌రెడ్డిని గెలిపించి తీరుతాయని ధీమా వ్యక్తం చేశారు. పేద , బడుగు బలహీన వర్గాలకు సంక్షేమ పథకాలు వందకి వంద శాతం అమలు చేశారని అన్నారు. మదనపల్లి నియోజకవర్గాన్ని అన్ని విధా లా అభివృద్ధి చేసే బాధ్యత తమదని భరోసా ఇచ్చారు. ప్రతి కుటుంబానికి ప్రభుత్వం తరపున ఎన్నో సంక్షేమ పథకాలు అందించిన ఘనత ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డికే దక్కుతుందని అన్నారు. జగన్‌ను మరోసారి ముఖ్యమంత్రి చేసుకోవాలని అన్నారు. ప్రతి ఒక్కరూ వైసిపి సైనికులుగా పనిచేసి రామసముద్రం మండలం తరపున అత్యధిక మెజార్టీతో తనను గెలిపించాలని ఓటర్లును అభ్యర్థించారు. పార్టీ గెలుపు కోసం కరపత్రాలు పంపిణీ చేస్తూ విస్తృతంగా పర్యటించారు. కార్యక్రమంలో సింగల్ విండో అధ్యక్షులు కేశవరెడ్డి, దొడ్డిపల్లి ఆనంద్, మాల మహనాడు అధ్యక్షులు అంబరీష్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఎన్నికల ప్రచారంలో కొరముట్ల శ్రీనివాసులు

చేసిన అభివృద్ధే గెలిపిస్తుంది :'కొరముట్ల'

చిట్వేలి : వైసిపి విజయం తథ్యమని రైల్వేకోడూరు వైసిపి అసెంబ్లీ అభ్యర్థి కొరముట్ల శ్రీనివాసులు అన్నారు. మండల పరిధిలోని పోలోపల్లి, పత్తిగుంటవారిపల్లెలో ఆదివారం నాయకులు, కార్యకర్తలతో కలిసి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కూటమి అంటూ అనేక పార్టీలు ఏకమై జగన్‌మోహన్‌రెడ్డిని ఢీకొనేందుకు ప్రయతిస్తున్నారని అన్నారు. అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందించిన ఘనత వైసిపి ప్రభుత్వానికే దక్కుతుందని అన్నారు. అనంతరం వైసిపి సీనియర్ నాయకులు ఎల్.వి.మోహన్ రెడ్డి మాట్లాడుతూ అభివృద్ధి జరగలేదని అసత్య ప్రచారాలు జరగలేదని ప్రతిపక్షాలకు తగదని అన్నారు. జగన్ ప్రభుత్వం ఏర్పడి కొద్ది రోజులకే కరోనా మహమ్మారితో ప్రపంచం అనేక కష్టాలు ఎదుర్కొన్న, ఎలాంటి భారం ప్రజల మీద పడకుండా ప్రభుత్వాన్ని నడిపిన ఘనత సిఎం జగన్‌కే దక్కుతుందని అన్నారు. కరోనాతో రాష్ట్రం రెండు సంవత్సరాలు అతలాకుతలమైన తిరిగి గాడిన పెట్టేందుకు మిగిలిన రెండున్నర సంవత్సరం ఇంత సంక్షేమ పథకాలు అభివృద్ధి జరిగినా, జరగలేదని అనడం ఎంతవరకు సబబు, ఆత్మ విమర్శ చేసుకోవాలని అన్నారు. పత్తిగుంటవారిపల్లి, బోయపల్లి, పోలోపల్లి, గిరి జన కాలనీలో విస్తృత ప్రచారం చేపట్టారు. కార్యక్రమంలో వైసిపి మండల కన్వీనర్ చెవ్వు శ్రీనివాసులు రెడ్డి, ఎంపిపి టంగుటూరి చంద్ర, చిట్వేలి ఉపసర్పంచ్ ఉమామ హేశ్వర్‌రెడ్డి, వైసిపి రాష్ట్ర కార్యదర్శి మలిశెట్టి వెంకటరమణ, సోషల్ వెల్ఫేర్ డైరెక్టర్ గుంటి వేదవ్యాస్, లింగం లక్ష్మీకర్, మంద సుధాకర్, దేవరాజు, రవి కుమార్ రాజు, వేణుగోపాల్‌రెడ్డి, వైసిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ఎస్.బాజీ

మతతత్వ పార్టీలకు మైనార్టీలు మద్దతు ఇవ్వరు

కలికిరి : మతతత్వ పార్టీలకు మైనార్టీలు మద్దతు ఇవ్వరని వైసిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎస్.బాజీ అన్నారు. సోమ వారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ వచ్చే సార్వత్రిక ఎన్నికలు ధర్మానికి, అధర్మానికి మధ్య జరుగుతున్న యుద్ధం అని అన్నారు. రాష్ట్రంలో ప్రశాంతంగా ఉన్నటువంటి ప్రజల మధ్య ఎన్‌డిఎ కూటమి చిచ్చు పెట్టే విధంగా ఉందని, హిందూ, ముస్లింల మధ్య ఉండే ప్రశాంత వాతా వణానికి భంగం కలిగించే మతతత్వ పార్టీలకు మైనార్టీలు దూరంగా ఉంటారని అన్నారు. పీలేరు ఎమ్మెల్యే అభ్యర్థి నల్లారి కిషోర్ కుమార్‌రెడ్డి, నల్లారి కిరణ్‌కుమార్‌రెడ్డిలను 2014లో ఎన్ని కల్లో చంద్రబాబు ఎర్రచందనం దొంగలు అన్నటు వంటి విషయాలు పీలేరు ప్రజలు మర్చిపోలేదని అన్నారు. వైసిపి మైనార్టీలకు ఏడు ఎమ్మెల్యే సీట్లు ఇస్తే, చంద్రబాబు కేవలం మూడు సీట్లకు మాత్రమే మైనారి టీలను పరిమితం చేశారని అన్నారు. రాజంపేట పార్ల మెంటు వైసిపి ఎంపీ అభ్యర్థి పెద్దిరెడ్డి మిథున్‌రెడ్డిని, ఎమ్మె ల్యే అభ్యర్థి చింతల రామచంద్రారెడ్డిని గెలిపించాలని కోరా రు. కార్యక్రమంలో ఎంపిపి నూర్జహాన్, నాయకులు ఖాదర్, రహమతుల్లా, వజ్రాల అన్వర్, మహమ్మద్, నసీరుద్దీన్, రహీం, హర్ష దావూద్, అల్తాఫ్, ఖాదర్‌బాషా, వల్లి పాల్గొన్నారు.

'నల్లారి'సోదరులను గెలిపించండి

కలికిరి : నల్లారి సోదరులను గెలిపించాలని మండలంలోని పల్లవోలు గ్రామపంచాయతీలో టిడిపి నాయకులు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. పల్లవోలు గ్రామపం చాయతీ పెద్దూరు, గడి పడమటపల్లి, గ్రామాలలో నల్లారి ఆనంద రెడ్డి, నల్లారి చంద్రకుమార్‌రెడ్డి, నల్లారి లక్ష్మీకర్‌రెడ్డిలు కూటమి ఎంపీ అభ్యర్థి కిరణ్‌కుమార్‌రెడ్డిని, పీలేరు ఎమ్మెల్యే అభ్యర్థి కిషోర్‌కుమార్‌రెడ్డిని గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో మండల అధ్యక్షుడు నిజాముద్దీన్, మాజీ జడ్‌పిటిసి మాలతి, రాజంపేట పార్ల మెంట్ కురుబకుల అధ్యక్షుడు జనార్దన్ గౌడ్, షావుద్దీన్, షఫీ పాల్గొన్నారు.

ఇంటింటి ప్రచారంలో టిడిపి నాయకులు

వైసిపికి ఓటు వేయాలని కోరుతున్న సుధీర్‌రెడ్డి

వైసిపితోనే సంక్షేమం, అభివృద్ధి

ప్రజాశక్తి - జమ్మలమడుగు రూరల్

వైసిపితోనే ప్రజలకు సంక్షేమం, అభివృద్ధి సాధ్యమని ఎమ్మెల్యే అభ్యర్థి మూలే సుధీర్‌రెడ్డి తెలిపారు. ఆదివారం స్థానిక మున్సిపల్ పరిధిలోని 12వ వార్డులో ఎన్నికల ప్రచారం చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జగనన్న విడుదల చేసిన మేనిఫెస్టోలో మళ్లీ సంక్షేమ పథకాలను కొనసాగించనున్నట్లు తెలిపారు. వీటితోపాటు మరింత లబ్ధి చేకూరేలా వైసిపి మేనిఫెస్టో ఉందన్నారు. సంక్షేమంతోపాటు అభివృద్ధికి సంబంధించిన విధానాలు కూడా మేనిఫెస్టోలో పొందుపరిచారన్నారు. జగనన్న మళ్లీ అధికారంలోకి రాకపోతే ప్రజలకు సంక్షేమ పథకాలు ఇంటికి చేరవని తెలిపారు. జగనన్న ప్రభుత్వం చేసిన అభివృద్ధిని తెలియచేస్తూ ఎమ్మెల్యే అభ్యర్థిగా రెండవసారి జగనన్న తనకు అవకాశం కల్పించారని, మీకు మరింత సేవ చేయడానికి ముందుకు వచ్చానన్నారు. ప్రతి ఓటరు తన రెండు ఓట్లను ఒకటి తనకు, రెండోది ఎంపీ అభ్యర్థి వైఎస్ అవినాష్‌రెడ్డికి వేయాలని సుధీర్‌రెడ్డి కోరారు. కార్యక్ర మంలో డాక్టర్ అగస్టీన్ రాజు, కత్తి శీను, మా ర్బుల్ శీను, గజ్జల లక్ష్మయ్య, మలికిరెడ్డి హనుమంత్ రెడ్డి, వైసిపి రాష్ట్ర అధికార ప్రతినిధి యోబు, పోచిరెడ్డి, మార్తల శివారెడ్డి పాల్గొన్నారు.

జగన్‌తోనే ప్రజా సమస్యలు పరిష్కారం

వేంపల్లె : జగన్‌తోనే రాష్ట్రంలోని ప్రజా సమస్యలు పరిష్కరమవుతాయని వైసీపీ నేతలు సతీష్ కుమార్ రెడ్డి, వైఎస్ యువరాజ్ రెడ్డి, జడ్పీటీసీ రవికుమార్ రెడ్డి పేర్కొన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆదివారం మండలంలోని నందిపల్లె గ్రామంలో స్థానిక నాయకులైన సర్పంచ్ సులోచన దేవి, బయపురెడ్డి ఆధ్వర్యంలో వారితోపాటు మండల కన్వీనర్ చంద్రఓబుల్ రెడ్డి, సర్పంచ్ రాచినేని శ్రీనివాసులు, ఎంపిపి లక్ష్మి గాయత్రి ఇంటింటికి వెళ్లి ఫ్యాన్ గుర్తుకు ఓటు వేయాలని కోరారు. వైసీపీ ప్రభుత్వం అమలు చేసిన అభివృద్ధి పనులను ప్రజలకు వివరించారు. రానున్న ఎన్నికల్లో సిఎం జగన్ రెడ్డిని, ఎంపీ అవినాష్ రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో వైసీపీ నేతలు తుషార్ నాగిరెడ్డి, శ్రీకాంత్ రెడ్డి, ప్రసాద్ రెడ్డి, రుద్ర భాస్కర్ రెడ్డి, రామగంగిరెడ్డి, బయపు రెడ్డి, షాదీ ఖానా ఛైర్మన్ షేక్షావలి, యూసుఫ్ జమిల్, చంద్ర శేఖర్ రెడ్డి, శ్రీరామిరెడ్డి, చంద్రారెడ్డి, కొండారెడ్డి, రవిశంకర్ రెడ్డి, మండల కో-ఆప్షన్ మెంబర్ అసనయ్య, పలువురు నేతలు పాల్గొన్నారు.

అలరించిన సాంస్కృతిక కార్యక్రమాలు

పులివెందుల రూరల్ : స్థానిక డాక్టర్ వైయస్ఆర్ ఉలిమెల్ల లేక్ ఫ్రంట్‌లో వారాంతపు సాంస్కృతిక కార్యక్రమాల్లో భాగంగా ఆదివారం నిర్వహించిన ప్రదర్శనలు ఎంతగానో ఆకట్టుకున్నాయి. గురువు మానస-గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డు, నంది అవార్డ్ గ్రహీత మానస నృత్య కళా కేంద్రం, ధర్మవరం వారి శిష్య బృందచ్ఛపే శాస్త్రీయ, వెస్టన్ నృత్య ప్రదర్శనలు నిర్వహించారు. కార్యక్రమంలో నృత్య గురువు మానస, పరిపాలనా అధికారి సుధాకర్, సిబ్బంది పాల్గొన్నారు.

నృత్య ప్రదర్శనలో చిన్నారులు

బోరు వేసినా.. తప్పని తాగునీటి తిప్పలు

ప్రజాశక్తి - దువ్వూరు

దువ్వూరులో తాగునీటి సమస్య పరిష్కారానికి కొత్త బోరు వేసినా ప్రజలకు నీటి కష్టాలు తప్పడంలేదు. పట్టణంలో తాగునీటి సమస్య పరిష్కారానికి శుక్రవారం కొత్తబోరు వేసి, మోటరు అమర్చారు. అయినా ప్రజలకు తాగునీటి సమస్య పరిష్కారం కాలేదని స్థానికులు వాపోతున్నారు. ఇందుకు సిబ్బంది, అధికారులు, సర్పంచ్ వీరిలో ఎవరు నిర్లక్ష్యంగా ఉంటున్నారోనని ప్రజలు చర్చించుకుంటున్నారు. తాగునీటి సమస్య కొంతవరకైనా పరిష్కరించేందుకు పది రోజులుగా ట్యాంకర్స్ ద్వారా నీటిని తెప్పిస్తున్నారు. అయితే ఈ నీరు ఏ వీధిలోకి వెళుతున్నాయోనని ప్రజలు ప్రశ్నించుకుంటున్నారు. అధికారుల పర్యవేక్షణ లేకపోవడం వల్లనే ఇలా జరుగుతోందనే ఆరోపణలు న్నాయి. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి దువ్వూరులో తాగునీటి సమస్య లేకుండా చూడాలని ప్రజలు కోరుతున్నారు.

దూర ప్రాంతం నుంచి నీరు తెచ్చుకుంటున్న దువ్వూరు ప్రజలు

'కాంగ్రెస్ పార్టీతోనే పేదలకు న్యాయం'

ప్రచారం చేస్తున్న ఎమ్మెల్యే అభ్యర్థి ధృవకుమార్ రెడ్డి

ప్రజాశక్తి - వేంపల్లె

కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తేనే పేదలకు న్యాయం జరుగుతుందని ఆ పార్టీ పులివెందుల అసెంబ్లీ అభ్యర్థి ధృవకుమార్‌రెడ్డి అన్నారు. ఆదివారం ఎన్నికల ప్రచారంలో భాగంగా వేంపల్లెలోని గరుగువీధి, బొడ్డుచావిడి వీధిలో కాంగ్రెస్ నాయకులు ఇంటింటి ప్రచారం చేశారు. కాంగ్రెస్ పార్టీకి ఓటు వేస్తే ఎపికి ప్రత్యేక హెూదా అమలు అవుతుందన్నారు. పార్టీ అధికారంలోకి వస్తే తొలి సంతకం ప్రత్యేక హెూదానే సంతకం పెడతారన్నారు. విభజన హామీలన్నీ అమలు చేస్తామన్నారు. ఉచిత విద్య కేజీ నుంచి పీజీ వరకు అందించనున్నట్లు ధృవకుమార్‌రెడ్డి వివరించారు. మొదటి సంవత్సరం కేంద్రం ద్వారా 30 లక్షల ఉద్యోగాలు, రాష్ట్రం ద్వారా 2.25 లక్షల ఉద్యోగాలకు నోటిఫికేషన్ కల్పించనున్నట్లు తెలిపారు. అమూల్యమైన ఓటును కడప ఎంపిగా షర్మిలకు, ఎమ్మెల్యేగా తనకు హస్తం గుర్తుకు ఓటు వేయాలని ప్రజలను కోరారు. కార్యక్రమంలో చక్రాయపేట మండలశాఖ అధ్యక్షుడు మూలంరెడ్డి రామాంజనేయరెడ్డి, డీసీసీ జిల్లా ఉపాధ్యక్షులు బీగాల రామకృష్ణ, ప్రధాన కార్యదర్శి నాగరాజా, వేమయ్య, వేమ రాజా, మైనార్టీ సెల్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఖాసీం, బీసీ సెల్ జిల్లా ఉపాధ్యక్షులు రవికుమార్, కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు శివకుమార్, మైనార్టీ నాయకులు మదార్, బద్రి, మణికంఠ, శేఖర్ పాల్గొన్నారు.

జమ్మలమడుగు రూరల్ : కాంగ్రెస్ పార్టీ గ్యారెంటీలకు మద్దతు ఇవ్వాలని సిపిఎం జమ్మలమడుగు పట్టణ కార్యదర్శి ఏసుదాసు కోరారు. ఆదివారం పెద్దముడియం మండలం సుద్ధపల్లె గ్రామంలో సిపిఎం ఆధ్వర్యంలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏసుదాసు మాట్లాడుతూ దేశంలోని ఎన్డీఏ కూటమికి ముఖ్యంగా బిజెపి విధానాలకు వ్యతిరేకంగా ఆంధ్రప్రదేశ్‌ను కాపాడుకునేందుకు ఇండియా వేదికలో ఉన్న కాంగ్రెస్ పార్టీ అష్టావధాన అంశాలను రూపొందించిందన్నారు. జమ్మలమడుగులో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పాముల బ్రహ్మానందరెడ్డిని, కడప పార్లమెంట్ అభ్యర్థి వైఎస్ షర్మిలను గెలిపించుకుంటే మన జిల్లాకు మేలు జరుగుతుందన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే రైతు రుణమాఫీగా రెండు లక్షలు, 10 సంవత్సరాల పాటు రాష్ట్రానికి ప్రత్యేకహెూదా, వృద్ధులకు రూ.4000, విభిన్నప్రతిభావంతులకు రూ.5000 పింఛన్ వస్తుందన్నారు. ఉపాధి కూలీకి ప్రతిరోజూ రూ.400 పడేలా చూస్తారన్నారు. రైతు పెట్టుబడిగా 50 శాతం లాభంతో మద్దతు ధర ఉంటుందన్నారు. రాష్ట్రంలో వైసిపి ప్రభుత్వం ఉద్యోగాలు ఇవ్వకుండా యువతను నిరుద్యోగులుగా మార్చిందన్నారు. ఉద్యోగ, ఉపాధి దొరకాలంటే కచ్చితంగా ఇండియా వేదిక ప్రభుత్వాన్ని ఇటు రాష్ట్రంలో, అటు కేంద్రంలో అధికారంలోకి తెచ్చు కోవాలన్నారు. కమిటీ సభ్యులు దాసరి విజయ్, కమల్ బాషా, పొన్నతోట దివాకర్, పి.కరిముల్లా, రాజు పాల్గొన్నారు.

ప్రచారం చేస్తున్న సిపిఎం నేతలు, కార్యకర్తలు

ఎంపీ సమక్షంలో పలువురు వైసిపిలో చేరిక

వైసిపిలో చేరినవారితో ఎంపీ, ఎమ్మెల్యే

ప్రజాశక్తి - చాపాడు

మండల పరిధిలోని సోమాపురం సర్పంచ్ శ్రీనివాసులరెడ్డి ఆధ్వర్యంలో ఎమ్మెల్యే ఎస్.రఘురామిరెడ్డి, ఎంపీ అవినాష్‌రెడ్డి సమక్షంలో ఆదివారం పలువురు వైసిపిలో చేరారు. లెక్కల సుధాకర్‌రెడ్డి, శ్రీనివాసులరెడ్డి, చిన్న కొండారెడ్డి, రాఘవరెడ్డి అనుచరులు వైసిపిలో చేరారు. ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ రాబోయే ఎన్నికల్లో సంక్షేమ పథకాలను అమలుచేసిన వైసిపికి మళ్లీ పట్టం కట్టాలని కోరారు. వైఎస్ జగన్ ప్రజా సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నారన్నారు. కార్యక్ర మంలో రాష్ట్ర ఉద్యాన శాఖ సలహాదారు సంబటురు ప్రసాద్ రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ అన్నపురెడ్డి శ్రీమన్నారాయణ రెడ్డి, ఎంపిపి టి. లక్ష్మమయ్య, శాంతరాజు, రామాంజనేయులు రెడ్డి, సుబ్బారెడ్డి, కిషోర్‌కుమార్ రెడ్డి, కర్నాటి నారాయణరెడ్డి, లోమడ జయరామిరెడ్డి, సి.వి.సుబ్బారెడ్డి, జయసుబ్బారెడ్డి, శ్రీకాంత్ రెడ్డి, మహేష్ యాదవ్, ఓబులేసు, తప్పెట శివ ప్రసాద్, ఓబులరెడ్డి, పుల్లయ్య, ఉదయ్ కుమార్ రెడ్డి, నవీన్ రెడ్డి, ముదిరెడ్డి ఓబులరెడ్డి, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

విగ్రహ ప్రతిష్టాపనలో ఎంపీ, ఎమ్మెల్యే

మండల పరిధిలోని సోమాపురంలో నూతనంగా ఏర్పాటు చేసిన సీతా లక్ష్మణ హనుమత్ సమేత శ్రీరామచంద్ర సీత దేవతల విగ్రహాల ప్రతిష్టాపనను ఆదివారం స్థానికులు ఘనంగా నిర్వహించారు. వేదపండితులు ప్రత్యేకపూజలు చేశారు. సీతా రాముల కల్యాణం నిర్వహించారు. ప్రత్యేక పూజా కార్యక్రమంలో ఎమ్మెల్యే ఎస్.రఘురామిరెడ్డి, ఎంపీ అవినాష్‌రెడ్డి పాల్గొన్నారు. అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. రాష్ట్ర హార్టికల్చర్ సలహాదారులు సంబటూరు ప్రసాద్ రెడ్డి, ఎంపిపి టి లక్షుమయ్య, మార్కెట్ యార్డ్ చైర్మన్ శ్రీమన్నారాయణ రెడ్డి, వైసిపి నాయకులు రెడ్యం వెంకట సుబ్బారెడ్డి, సర్పంచ్ శ్రీనువాసుల రెడ్డి, మాజీ సర్పంచ్ రామాంజనేయుల రెడ్డి పాల్గొన్నారు.

ఎన్నికల ప్రచారంలో మాట్లాడుతున్న సునీత

న్యాయాన్ని గెలిపించండి.. కాంగ్రెస్ పార్టీకి ఓటు వేయండి

ప్రజాశక్తి - పులివెందుల రూరల్

కడప పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి అభ్యర్థిగా వైయస్ షర్మిలమ్మ, పులివెందుల అసెంబ్లీ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా ధ్రువకుమార్‌రెడ్డి పోటీ చేస్తున్నారని, వారిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని మాజీ మంత్రి వైయస్ వివేకానందరెడ్డి కుమార్తె డాక్టర్ సునీత ఓటర్లను కోరారు. పట్టణంలో పెద్ద రంగాపురం తదితర ప్రాంతాల్లో ఆదివారం ఆమె రోడ్డు షో నిర్వహిస్తూ.. ప్రధాన కూడళ్లల్లో ప్రసంగించారు. దివంగత ముఖ్యమంత్రి రాజశేఖర్ రెడ్డి, దివంగత మాజీ మంత్రి వివేకానంద్‌రెడ్డి పులివెందుల నియోజకవర్గ అభివృద్ధికి ఎనలేని కృషి చేశారని తెలిపారు. వారి హయాంలోనే పులివెందుల పట్టణం ఎంతో పురోగతి సాధించిందన్నారు. నిందితులకు ఎవరూ ఓట్లు వేయొద్దని ఆమె పిలుపునిచ్చారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పిసిసి మీడియా చైర్మన్ ఎన్.తులసిరెడ్డి, శివప్రకాష్‌రెడ్డి, కాంగ్రెస్ అభిమానులు, కార్యకర్తలు పాల్గొన్నారు

జగన్ పాలనలో ఛార్జీల మోత

- పిసిసి మీడియా చైర్మన్ తులసిరెడ్డి

ప్రజాశక్తి - వేంపల్లె

ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వం ప్రజలపై ఛార్జీల మోత మోగిస్తున్నారని పిసిసి మీడియా చైర్మన్ తులసిరెడ్డి అన్నారు. ఆదివారం వేంపల్లెలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ వైసిపి పాలనలో పన్నులు, ధరలు, చార్జీల మోత మోగుతోందన్నారు. ముఖ్య మంత్రిగా జగన్‌రెడ్డి అయ్యాక అయిదేళ్ల కాలంలో ప్రజలపై రూ.3 లక్షల కోట్లు అదనపు ఆర్థిక భారం పడిందని చెప్పారు. పొరుగు రాష్ట్రాలైన కర్ణాటక, తమిళనాడు కంటే ఎపిలో పెట్రోలు, డీజిల్ ధరలు అధికంగా ఉన్నట్లు చెప్పారు. మద్యం, ఇసుక, సిమెంటు, నిత్యవసర వస్తువుల ధరలు విపరీతంగా పెరిగినట్లు చెప్పారు. కరెంటు ఛార్జీలు 8 సార్లు పెంచి రూ.50 వేల కోట్లు ప్రజలపై అదనపు భారం వేశారని తెలిపారు. జగన్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చింది గోరంత .. ప్రజల నుండి లాక్కొన్నది కొండంత అన్నారు. బిజెపికి ప్రాంతీయ పార్టీలు బానిసలుగా మారాయన్నారు.ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని గెలిపించాలని తులసిరెడ్డి కోరారు.

మాంసాహార భోజనం వితరణ

ప్రజాశక్తి - పులివెందుల టౌన్

తొండూరు మండలం సంతకొవ్వూరుకు చెందిన రమణ కుమారుడు చరణ్ 18వ జన్మదిన సందర్భంగా ఆదివారం స్థానిక ముద్దనూరు రోడ్డులోని విభిన్నప్రతిభావంతుల కమ్యూనిటీ భవనంలో కేక్ కట్ చేశారు. అనంతరం విభిన్నప్రతిభావంతులకు మాంసాహార భోజనం అందజేశారు. కార్యక్రమంలో విభిన్నప్రతి భావంతుల నెట్ వర్క్ రాష్ట్ర అధ్యక్షులు ఇరికిరెడ్డి రఘునాథరెడ్డి, యుసిఐఎల్ ఎంప్లాయిస్ యూనియన్ అధ్యక్షులు రంగాపురం బొగ్గుల సుగుణాధరెడ్డి, సంతకొవ్వూరు రమణ, జేఎస్టీయూ అధ్యాపకులు నిరంజన్‌రెడ్డి, చెన్నకేశవ, చరణ్ మిత్ర బృందం పాల్గొన్నారు.

భోజనం పెడుతున్న చరణ్ కుటుంబ సభ్యులు

నేత్ర కిట్‌ను అందిస్తున్న ఎరికలమ్మ కుటుంబ సభ్యులు

ఎరికలమ్మ నేత్రదానం

ప్రజాశక్తి - పులివెందుల రూరల్

పట్టణంలోని ప్రశాంతి నగర్‌కు చెందిన అవిలి ఎరికలమ్మ ఆదివారం మరణించడంతో ఆమె కుమారులు గుర్రప్ప, పెద్దబాబు, కోడళ్లు లక్ష్మీదేవి, పద్మావతి, మనవళ్ళు గురుచరణ్, సుధీర్, మనవరాలు సాయి సునయన ఎరికలమ్మ నేత్రదానానికి అంగీకరిస్తూ స్నేహిత అమృత హస్తం సేవాసమితి నేత్ర సేకరణ కేంద్రం అధ్యక్షులు రాజుకు సమాచారం ఇచ్చారు. టెక్నీషియన్ హరీష్‌తో కలిసి మృతురాలు ఇంటివద్దకెళ్లి ఆమె పార్థివదేహం నుండి కార్నియాలను సేకరించి హైదరాబాద్‌లోని డాక్టర్ అగర్వాల్ నేత్రనిధికి పంపారు. ఈ సందర్భంగా రాజు మాట్లాడుతూ కుటుంబంలోని వ్యక్తి లేదా సన్నిహితులు ఎవరైనా మరణిస్తే నేత్రదానంపై అవగాహన కల్పించి, నేత్రదానానికి అంగీకారం తెలిపిన అనంతరం 99665 09364 లేదా 70932 04537 సమాచారం ఇవ్వాలన్నారు. నేత్రదానానికి అంగీకారం తెలిపిన కుటుంబ సభ్యులకు బంధువులు, సన్నిహితులు, సేవాసమితి బృందం కృతజ్ఞతలు తెలిపారు.

ప్రచారం చేస్తున్న వైఎస్ ప్రమీలమ్మ

ప్రచార జోరులో వైసిపి నేతలు

ప్రజాశక్తి - పులివెందుల రూరల్

పులివెందుల నియోజవర్గంలో వైసిపి ఎన్నికల ప్రచారం జోరుగా, హుషారుగా సాగుతోంది. పట్టణంలో ఆదివారం గాయత్రి కాలనీలో మున్సిపల్ ఇంచార్జ్ వైయస్ మనోహర్‌రెడ్డి ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ఇంటింటికి వెళ్లి వైయస్ మనోహర్‌రెడ్డి ఫ్యాన్ గుర్తుకు ఓటెయ్యాలని ప్రజలను అభ్యర్థించారు. పెద్ద కన్నప్ప కాలనీలో వైయస్ మనోహర్‌రెడ్డి సతీమణి ప్రమీలమ్మ ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పరిపాలనలో సంచలన మార్పులు తెచ్చిన ఘనత జగన్‌దేనని తెలిపారు. పులివెందులను మహానగరాలకు ధీటుగా సుందరీకరణ, అభివృద్ధి పనులు చేశారన్నారు. తాము ఈ ప్రభుత్వంలో చేసిన మంచిని చూసి మరోసారి ప్రజలందరూ ఆశీర్వదించి జగన్, అవినాష్‌రెడ్డిని అఖండ మెజారిటీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ వరప్రసాద్, రాష్ట్ర సివిల్ సప్లయ్ డైరెక్టర్ హాల్ గంగాధర్ రెడ్డి, వైస్ చైర్మన్ హాఫీజ్, జేసిఏలు పార్నపల్లి కిషోర్, చంద్రమౌళి, కో-ఆప్షన్ నెంబర్ చంద్రమౌళి, నాయకులు పాల్గొన్నారు.

చక్రాయపేట : వైసిపి మండల ఇన్చార్జి వైఎస్ కొండారెడ్డి చిలేకంపల్లి, గడ్డంవారిపల్లి పంచాయతీలో మూలపల్లె, బయమ్మగారిపల్లి, గడ్డంవారిపల్లె, మధుకవాండ్లపల్లె, బండమీదపల్లె, గొంది గ్రామాల్లో ఇంటింటా ప్రచారం చేశారు. ఎమ్మెల్యేగా వైఎస్ జగన్మోహన్‌రెడ్డికి, ఎంపీగా వైయస్ అవినాష్‌రెడ్డికి ఓట్లు ఫ్యాన్ గుర్తుకు వేయాలని ఓటర్లను కోరారు. కార్యక్రమంలో జడ్పిటిసి శివప్రసాద్‌రెడ్డి, మండల కన్వీనర్ ప్రవీణ్ కుమార్ రెడ్డి, ఎంపిపి మాధవి బాలకృష్ణ ,సింగల్ విండో అధ్యక్షుడు శేషారెడ్డి, జెసిఎస్ కన్వీనర్ లోమడ రామాంజుల రెడ్డి , గండి దేవస్థాన పాలకమండలి సభ్యులు రాసినేని మధు, మండల సమన్వయకర్త ఓబుల్ రెడ్డి, ఎంపీటీసీ కిరణ్ కుమార్‌రెడ్డి, సర్పంచ్ సురేష్ కుమార్ రెడ్డి, కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

వృద్ధురాలిని ఓటు అడుగుతున్న వైఎస్ కొండారెడ్డి

వేధిస్తున్న అపరిశుభ్రత, పందుల సంచారం

మురికి కుంట పక్కన తిరుగుతున్న పందులు

ప్రజాశక్తి - చాపాడు

మైదుకూరు మున్సిపాలిటీ ప్రజలను అపరిశుభ్రత, పందుల సంచారం తీవ్రంగా వేధిస్తోంది. మున్సిపాలిటీ పరిధిలోని 24 వార్డులలో 18 వార్డుల వరకు మైదుకూరు పట్టణంలోనే ఉన్నాయి. పట్టణ పరిధిలో అన్ని కాలనీల్లో పందుల బెడద అధికంగా ఉంది. ముఖ్యంగా బద్వేల్ రోడ్డులోని జోసఫ్ పేట, శాంతి నగర్, మహబూబ్ నగర్, మార్కెట్ రోడ్డు, కడప రోడ్డులోని మసీదు రోడ్డు, రిజిస్టర్ కార్యాలయం రోడ్డు, బస్టాండ్, నంద్యాల రోడ్డు, ప్రొద్దుటూరు రోడ్డులోని కేసీ కాలువల వద్ద పందుల బెడద అధికంగా ఉన్నది. మున్సిపాలిటీ పరిధిలో 120 వరకు నిల్వ ఉండే మురికి కుంటలు ఉన్నట్లు ఆరోగ్య శాఖ సిబ్బంది గుర్తించారు. ప్రధాన రహదారి వెంబడి పందులు ఒక్కసారిగా రోడ్డు దాటుతున్న సమయంలో ద్విచక్ర వాహన దారులు వాటిని ఢీకొని ప్రమాదాలకు గురైన సందర్భాలు కోకొల్లలు. మున్సిపాలిటీ అధికారులు పలు దఫాలు పందుల యజమానులు పిలిపించి మాట్లాడినప్పటికీ ఉపయోగం లేదు. అందులో పందుల యజమానులను మునిసిపాలిటీ వర్కర్లుగా విధుల్లోకి తీసుకుంటామని కచ్చితమైన హామీ లేకపోవడంతో వారు పందుల పెంపకాన్ని వదిలేయడం లేదు. అయితే వాటిని ఒక చోట సంరక్షించుకోకుండా ఇష్టానుసారంగా వదులు తున్నారు. దీంతో అవి మురికి కుంటలలో తిరుగుతూ దుర్వాసన వెదజల్లుతూ.. రోగాలకు కారణమవుతున్నాయి. ఇప్పటికైనా అధికారులు స్పందించి మున్సిపాలిటీ పరిధిలోని అన్ని వార్డులలో ఇష్టానుసారంగా తిరుగుతున్న పందుల బెడద లేకుండా చేయాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

ప్రచారంలో టిడిపి ఎంపీ, ఎమ్మెల్యే అభ్యర్థులు భూపేష్‌రెడ్డి, మాధవి

మార్పు రావాలంటే టిడిపి రావాలి

- కడప టిడిపి అసెంబ్లీ అభ్యర్థి మాధవి

ప్రజాశక్తి - కడప అర్బన్

వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో టిడిపి గెలుపు ఖాయమని కడప అసెంబ్లీ అభ్యర్థి మాధవి అన్నారు. ఆదివారం నగరంలోని 13వ డివిజన్ పటేల్ రోడ్డులో రవిశంకర్‌రెడ్డి ఆధ్వర్యంలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. టిడిపి సంక్షేమ పథకాల గురించి వివరించారు. మాధవితో పాటు కడప ఎంపీ అభ్యర్థి భూపేష్‌రెడ్డి, పోలిట్ బ్యూరో సభ్యులు ఆర్.శ్రీనివాసరెడ్డి గడప, గడపకు వెళ్లి టిడిపి పథకాలను వివరించారు. ఈ సందర్భంగా మాధవి మాట్లాడుతూ కడపలో మార్పు కావాలంటే టిడిపి ప్రభుత్వం రావాలని పేర్కొన్నారు. 14వ డివిజన్ పుట్లంపల్లెలో వైసిపి నుంచి టిడిపిలో పరువులు చేయడం హర్షణీయమని చెప్పారు. వేణుగోపాల్‌రెడ్డి ఆధ్వర్యంలో దాదాపు 60 మంది కుటుంబాలు చేరాయి. వీరందరికి కండువ కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కార్యక్రమంలో నాయకులు అమీర్‌బాబు, లక్ష్మిరెడ్డి, దుర్గాప్రసాద్, గోవర్ధన్‌రెడ్డి, పీరయ్య, మన్మోహన్‌రెడ్డి, రవిశంకర్‌రెడ్డి, ఎద్దుల రవి, అఫ్సర్‌ఖాన్, గుర్రప్ప, రాయుడు, రెడ్డయ్య, సుబ్బరాయుడు, చంద్రమౌళిశ్వర్, జక్వోబ్, సురేష్, మురళీ, బిజెపి నాయకులు తుంగ రమణయ్య, కార్యకర్తలు, అభిమానలు పాల్గొన్నారు.

వేంపల్లె : ముఖ్యమంత్రి జగన్‌మోహన్ రెడ్డి అహంకారానికి, నిర్లక్ష్యానికి పులివెందుల ప్రజలే ఎన్నికల్లో బుద్ధి చెప్పేందుకు సిద్ధంగా ఉన్నారని టిడిపి పులివెందుల అసెంబ్లీ అభ్యర్థి బిటెక్ రవీంద్రనాథ్‌రెడ్డి అన్నారు. ఆదివారం సాయంత్రం ఎన్నికల ప్రచారంలో భాగంగా వేంపల్లె పంచాయతీ పరిధిలోని చింతల మడుగుపల్లెలో స్థానిక నాయకులతో కలిసి ఆయనతోపాటు లతారెడ్డి, రఘునాథ్‌రెడ్డి, రామిరెడ్డి ఇంటింటి ప్రచారం చేశారు. కార్యక్రమంలో టిడిపి మండల కన్వీనర్ రామమునిరెడ్డి, ఫైనాన్స్ కార్పొరేషన్ మాజీ డైరెక్టర్ మహమ్మద్ షబ్బీర్, జయరామిరెడ్డి, నిమ్మకాయల మహమ్మద్ దర్బార్, జయచంద్రారెడ్డి, పివి రమణ, మాజీ ఎంపిటిసి సంటెన్న, డివి సుబ్బారెడ్డి, రామగంగిరెడ్డి, ఆర్‌వి రమేష్, ఫయాజ్ బాషా, మహమ్మద్ ఇనాయతుల్లా, వేమాకుమార్, దేవస్థానం మాజీ చైర్మన్ ఎద్దుల కొండ్రాయుడు, బాలస్వామిరెడ్డి, జగన్నాథరెడ్డి, జనసేన అధ్యక్షుడు హరీష్, బిజెపి నాయకురాలు సుష్మా, శ్రీను, పోతిరెడ్డి శివ పాల్గొన్నారు.

20 కుటుంబాలు టిడిపిలో చేరిక

చింతలమడుగుపల్లెలో వైసిపి నుండి 20 కుటుంబాలు టిడిపిలో చేరాయి. ఆదివారం సాయంత్రం ఎస్పీ జయరామిరెడ్డి ఆధ్వర్యంలో చింతలమడుగుపల్లె గ్రామానికి చెందిన చావలి నాగముని, గండు ఓబులేసు, కిరణ్, రాజుతో పాటు పలు కుటుంబాల టిడిపిలోకి వచ్చారు. వీరికి బిటెక్ రవీంద్రనాథ్ రెడ్డి కండువాలు వేసి ఆహ్వానించారు. కిషోర్, మాజీ సర్పంచ్ వీరలింగేశ్వరరెడ్డి ఆధ్వర్యంలో నందిపల్లికు చెందిన మనోహర్ రెడ్డి, వేమారెడ్డిలు కూడా పార్టీలో చేరారు.

ప్రొద్దుటూరు (పుట్టపర్తి సర్కిల్) : ప్రొద్దుటూరు బలిజ సంఘం ఆధ్వర్యంలో పెన్నా నది ఒడ్డున గల బలిజ కల్యాణమండపంలో ప్రొద్దుటూరు టిడిపి మాజీ పట్టణ అధ్యక్షులు ఘంటసాల వెంకటేశ్వర్లు, మాజీ కౌన్సిలర్ బుక్కపట్నం జయశంకర్, బలిజ సంఘ నాయకుల ఆధ్వర్యంలో బలిజ సంఘీయుల ఆత్మీయ సమావేశం ఏర్పాటు చేశారు. కడప ఎంపీ అభ్యర్థి చదిపిరాళ్ల భూపేష్ రెడ్డి, ప్రొద్దుటూరు నియోజకవర్గ టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి నంద్యాల వరదరాజులరెడ్డి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా పలువురు బలిజ సంఘం నాయకులు మాట్లాడుతూ జనసేన అధినేత పవన్‌కల్యాణ్ పిలుపుమేరకు తామంతా ఎన్డీఏ కూటమి బలపరిచిన అభ్యర్థికి ఓట్లు వేసి గెలిపించాల్సిన అవసరం ఉందన్నారు. కార్యక్రమంలో జనసేన నాయకులు మంచి శివ మాట్లాడారు. రానున్న ఎన్నికలలో ఎంపీ అభ్యర్థిగా తనను ఎమ్మెల్యే అభ్యర్థిగా వరదను గెలిపించాల్సిన బాధ్యత బలిజలపై ఉందని భూపేష్‌రెడ్డి పిలుపునిచ్చారు. కార్యక్రమంలో బలిజ సంఘ ముఖ్యులు సొద్దల మధు, రిటైర్డ్ ఎస్ఐ శంకర్, మందాల మునయ్య, మాజీ కౌన్సిలర్ ఘంటసాల సావిత్రమ్మ, కోటా శ్రీదేవి, టిడిపి నాయకులు ఇవి సుధాకర్ రెడ్డి, విఎస్ ముక్తియార్ పాల్గొన్నారు.

పులివెందుల రూరల్ : మున్సిపాలిటీ పరిధిలోని రజక కాలనీలో ఆదివారం మారెడ్డి సాహితీరెడ్డి స్థానిక నాయకులతో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. పులివెందుల ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేస్తున్న మారెడ్డి రవీంద్రనాథ్ రెడ్డి (బిటెక్ రవి)ని, కడప ఎంపీ అభ్యర్థి భుపేష్‌రెడ్డిని గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు.

సింహాద్రిపురం : మండల పరిధిలోని లోమడ, దిద్దేకుంట, కడప నాగయ్యపల్లి గ్రామల్లో ఆదివారం ఇంటింటికి వెళ్లి టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి మారెడ్డి రవీంద్రనాథ్ రెడ్డి, ఎంపీ అభ్యర్థి భూపేష్‌రెడ్డికి ఓటు వేసి గెలిపించాలని మారెడ్డి జయ భరత్ రెడ్డి, మారెడ్డి రామ్‌రెడ్డి కోరారు. కార్యక్రమంలో ఆయా గ్రామ ప్రజలు, మండల నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు. టిడిపి అధినేత చంద్రబాబు పాలనలో అన్ని వర్గాలు అభ్యున్నతి సాధిస్తాయని టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి మారెడ్డి రవీంద్రనాథ్‌రెడ్డి సోదరుడు జయభరత్ రెడ్డి పేర్కొన్నారు. ఆదివారం మండలంలోని నిడివెలగల, అగ్రహారం గ్రామాలలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఎర్రగుంట్ల : మండలంలోని తుమ్మలపల్లి, జువారి కాలనీల్లో ఆదివారం కూటమి శ్రేణులు ఎన్నికల ప్రచారం నిర్వహించాయి. కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి ఆదినారాయణ రెడ్డి సతీమణి అరుణమ్మ ప్రతి గడపకు వెళ్లి కూటమి అభ్యర్థులను గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో జనసేన జగదీష్ పాల్గొన్నారు.

బ్రహ్మంగారిమఠం : బ్రహ్మంగారిమఠంలో మైదుకూరు ఎన్‌డిఎ కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి పుట్టా సుధాకర్ యాదవ్ సమక్షంలో ఆదివారం పలువురు టిడిపిలో చేరారు. ఎల్లటూరు సాంబశివారెడ్డి, ఎస్ఆర్ శ్రీనువాసుల రెడ్డి ఆధ్వర్యంలో ఊటుకూరు గంగిరెడ్డి, రఘురామిరెడ్డి, రమణారెడ్డి, ఎల్లటూరు ఈశ్వర్‌రెడ్డి, జయరామిరెడ్డి చేరారు. అనంతరం వారు మాట్లాడుతూ పుట్టా గెలుపు కోసం కృషి చేస్తామన్నారు. కార్యక్రమంలో టిడిపి మండల నాయకులు పోలిరెడ్డి, పూజా శివయ్య, బోలా శ్రీను, నారాయణ, ఎల్లటూరు నారాయణ రెడ్డి, శివారెడ్డి పాల్గొన్నారు.

పార్టీలో చేరిన వారితో పుట్టా సుధాకర్ యాదవ్

విద్య, వైద్య, వ్యవసాయ రంగాలకు అధిక ప్రాధాన్యత

- మైదుకూరు ఎమ్మెల్యే రఘురామిరెడ్డి

ప్రజాశక్తి - మైదుకూరు

ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి రాష్ట్రంలో విద్య, వైద్యం, వ్యవసాయానికి అధిక ప్రాధాన్యత ఇచ్చారని మైదుకూరు ఎమ్మెల్యే ఎస్.రఘురామిరెడ్డి అన్నారు. స్థానిక పార్టీ కార్యాలయంలో ఆదివారం ఆయన ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి విడుదల చేసిన మేనిఫెస్టో సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ.. 2019 ఎన్నికలలో వైసిపి ఇచ్చిన మేనిఫెస్టోలో 99శాతం అమలు చేశామన్నారు.ప్రతి హామీని నెరవేర్చి సంక్షేమ పథకాలతోపాటు అభివృద్ధి కూడా రాష్ట్రంలో జరిగిందన్నారు. కొన్ని పత్రికలు రాష్ట్రంలో సంక్షేమం మాత్రమే ఉందని అభివృద్ధి జరగడం లేదని ప్రచురించడం బాధాకరమన్నారు. తెలుగుదేశం పార్టీ ప్రభుత్వంలో ఎన్ఆర్ఇజిఎస్ పథకంలోని నిధులను నీరు-చెట్టు కింద బొక్కేశారని తెలిపారు. అభివృద్ధి ఏమి జరగలేదన్నారు. జగన్మోహన్‌రెడ్డి ఎన్ ఆర్ఇజిఎస్ నిధుల ద్వారా సచివాలయాలు, రైతు భరోసా కేంద్రాలు, విలేజ్ హెల్త్ క్లినిక్‌లు నిర్మించి అభివృద్ధి చేశారన్నారు. సచివా లయంలో అధికారులు ఉండి ప్రజలకు కావలసిన సేవలు అందిస్తున్నారని, ఇవన్నీ కూడా అభివృద్ధి కాదా అని ప్రశ్నించారు. 2019లో ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి మేనిఫెస్టో విడుదల చేయగా.. చంద్రబాబు నాయుడు ఈ పథకాలన్ని అమలు చేస్తే రాష్ట్రం శ్రీలంక అవుతుందని ఎద్దేవా చేశారని గుర్తు చేశారు. అదే ఇప్పుడు చంద్రబాబు నాయుడు జగన్మోహన్ రెడ్డి ఇచ్చిన పథకాలకన్నా ఎక్కువగా చేస్తామని ప్రకటించారని, ఇప్పుడు ఏమైనా సింగపూర్ అవుతుందా అని ఎమ్మెల్యే ప్రశ్నించారు. జగన్మోహన్ రెడ్డి చెబితే చేస్తారని పేర్కొన్నారు. ప్రజలు చంద్రబాబు చెప్పే కల్లబొల్లి మాటలు ఎవరు నమ్మరని తెలిపారు. ప్రజలంతా ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి వైపు ఉన్నారని, వచ్చే ఎన్నికలలో మళ్లీ ముఖ్యమంత్రిగా జగన్మోహన్ రెడ్డి ప్రమాణ స్వీకారం చేస్తారని రఘురామిరెడ్డి ధీమా వ్యక్తం చేశారు.

కార్యక్రమాలపై సమీక్ష

ప్రజాశక్తి - పులివెందుల టౌన్

పట్టణంలోని విశ్రాంతి ఉద్యోగుల భవనంలో ఆదివారం మానవత స్వచ్ఛంద సేవాసంస్థ నెలవారీ సమావేశం ఆ సంస్థ అధ్యక్షుడు నంబూరి సుబ్బరాయుడు అధ్యక్షతన నిర్వహించారు. ముఖ్యఅతిథిగా సారెడ్డి చంద్రశేఖరరెడ్డి హాజరయ్యారు. సమావేశంలో మానవత స్వచ్ఛంద సేవా సంస్థ ఈనెల లో నిర్వహించిన కార్యక్రమాలను సమీక్షించారు. సారెడ్డి చంద్రశేఖర్‌రెడ్డి దీనబంధు జనార్ధనరెడ్డికి రూ.6 వేలు ఆర్థికసాయం అందజేశారు. హాజరైన సభ్యులకు బి.వి. క్రిష్ణారెడ్డి అల్పాహారం ఏర్పాటుచేశారు. మాత సంస్థ సభ్యులు శంభురెడ్డి, మానవ సంస్థ సభ్యులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న శంభురెడ్డి

నగదును బ్యాంకుల్లో జమ చేయాలి

ప్రజాశక్తి-పీలేరు

ప్రభుత్వ మద్యం దుకాణాల్లో పని చేసే సూపర్ వైజర్లు ముందు రోజు మద్యం అమ్మగా వచ్చిన నగదును సకాలంలో సంభందిత బ్యాంకుల్లో జమ చేయాలని అన్నమయ్య జిల్లా ఫ్లయింగ్ స్క్వాడ్ టీం నోడల్ అధికారి చంద్రా నాయక్ సంభందిత సూపర్ వైజర్లను ఆదేశించారు. అదివారం ఆయన మండలంలోని తలపుల గ్రామం, పీలేరు పట్టణంలోని పలు ప్రభుత్వ మద్యం దుకాణాలను ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా స్థానిక విలేకరులతో ఆయన మాట్లాడుతూ తమ బృందం ఇప్పటి వరకు తనిఖీ చేసిన ప్రతి షాపు లోనీ సూపర్ వైజర్లు సకాలంలో నగదు చలానా రూపంలో జమ చేస్తున్నట్లు తెలిపారు. మద్యం నియంత్రణ కోసం జిల్లాలోని చెక్ పోస్టులతో పాటు ప్రభుత్వ మద్యం దుకాణాలు ఆకస్మిక తనిఖీలు చేస్తూ, ఎప్పటి కప్పుడు జిల్లా ఎన్నికల అధికారి దృష్టికి సమాచారం తీసుకు వెళు తున్నట్లు తెలిపారు. సంభందిత రిజిస్టర్ల ద్వారా నిల్వగల స్టాకును సిబ్బంది సహాయంతో నిశితంగా పరిశీలించారు. ఈ తనిఖీల్లో తన వెంట డిప్యూటీ తహాశీల్దారు జయసింహ, ఎక్సైజ్ ఎస్ఐ రామకృష్ణ శాస్త్రి, పోలీసు ఎస్ఐ గాయత్రి, జిఎస్‌టిఒ అధికారి హేమంత్ కుమార్‌తో పాటు టీం సభ్యులు సుధాకర్, విజయ్, రెడ్డినాయక్ పాల్గొన్నారు.

నేటి నుంచి ఉచిత సమ్మర్ క్యాంప్

ప్రజాశక్తి - రాయచోటి

జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో పట్టణంలో కొత్తపేట జగదాంబ సెంటర్‌లో ఉన్న విజ్ఞాన్ స్కూల్ లో సోమవారం ఉచిత సమ్మర్ క్యాంప్ ను ప్రారంభిస్తున్నట్లు జన విజ్ఞాన వేదిక జిల్లా ప్రధాన కార్యదర్శి ప్రకాష్ రెడ్డి, జిల్లా కోశాధికారి రామయ్య, మండల శాఖ అధ్యక్షులు ఆంజనేయులు ఒక ప్రకటనలో తెలియజేశారు. కార్యక్రమంలో విద్యార్థులకు డ్రాయింగ్, పెయింటింగ్, సైన్స్ ప్రయోగాలు, స్టోరీ టెల్లింగ్, వినోద గణితం, మేజిక్ షో మొదలైన అంశాలు ఉంటాయని తెలిపారు. సంవత్సరం పొడవునా పుస్తకాలు చదవడం, పరీక్షలు రాయడం వంటి అంశాలతో అలసిపోయిన విద్యార్థులకు ఈ వేసవిలో జెవివి వారు వినోదం విజ్ఞానం అందించడానికి ఈ సమ్మర్ క్యాంప్ ఏర్పాటు చేస్తున్నా రన్నారు. ఈ ఉచిత సమ్మర్ క్యాంపును అందరు విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని పేర్కొన్నారు. ఉదయం 9 గంటల నుంచి 11 గంటల వరకు కార్యక్రమం ఉంటుందని తెలిపారు.

ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు : ఎమ్మెల్యే

ప్రజాశక్తి-చెన్నూరు

ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్మోహన్ రెడ్డి ప్రవేశపెట్టిన పథకాలు అర్హులైన ప్రతి కుటుంబానికి అందజేశారని, తిరిగి అధికారంలోకి వస్తే కొనసాగుతాయని ఎమ్మెల్యే పి.రవీంద్రనాథ్ రెడ్డి అన్నారు. చెన్నూరు మైనార్టీ కాలనీలో మైనార్టీ నాయకులు అన్వర్‌బాషా, మునీర్ అహ్మద్, సాదిక్అలీ, అబ్దుల్ రబ్, హస్రత్, వారిష్, జుమన్, కరీం ఆధ్వర్యంలో 30 కుటుంబాలు వైసిపిలో చేరాయి. వీరందరికి ఎమ్మెల్యే కండువాలు వేసి పార్టీలోకి సాధారంగా ఆహ్వానించారు. అనంతరం మండలంలోని గుర్రంపాడు గ్రామపంచాయతీలో నాయకులు చల్లా మధుసూదన్‌రెడ్డి ఆధ్వర్యంలో మండల వ్యాప్తంగా వైసిపి నాయకులు కార్యకర్తలు అభిమానులతో ఆత్మీయ సమావేశం ఏర్పాటు చేశారు. ఇక్కడా 30 మంది ఆరిఫ్ అన్వర్, మొహిదీన్, యాసీన్, జాఫర్, వకీల్, ఆలీ, ఖాదర్, గౌస్ పీర్, ఫయాజ్, మౌలాలి, ముస్తాఫ్, మహమ్మద్, కాజా, కరీం, ఆజాం, పార్టీలో చేరారు, కార్యక్రమంలో సికెదిన్నె జడ్‌పిటిసి నరేన్ రామాంజులరెడ్డి, వైసిపి జిల్లా ఉపాధ్యక్షులు గుమ్మ రాజేంద్ర ప్రసాద్‌రెడ్డి, వైసిపి మండల కన్వీనర్ జి.ఎన్ భాస్కర్‌రెడ్డి, ఎంపిపి చీర్ల సురేష్ యాదవ్, ఆర్‌విఎస్ఆర్, ముదిరెడ్డి సుబ్బారెడ్డి, చల్ల వెంకటసుబ్బారెడ్డి, చల్లా అన్వేష్, చల్ల శివారెడ్డి, జెఎసి కన్వీనర్లు నిరంజన్‌రెడ్డి, ఆరవేటి శ్రీనివాసులు, ఎంపిటిసిలు, సర్పంచులు, వైసిపి నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

కార్మికుల సమస్యలను విస్మరించిన ప్రభుత్వాలు : సిఐటియు

ప్రజాశక్తి - రాయచోటిటౌన్

జిల్లాలో నిర్వహించబోయే మేడే కార్యక్రమాలను జయప్రదం చేయాలని సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఎ.రామాంజులు పిలుపు నిచ్చారు. ఆదివారం సిఐటియు జిల్లా కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 1886 సంవత్సం అమెరికాలోని చికాగో నగరంలో కార్మిక వర్గం 8 గంటల పనిదినం కోసం పెద్దఎత్తున పోరాటం చేసి సాధించిన రోజే మేడే అన్నారు. 138 సంవత్సరాలుగా సాధించుకున్న హక్కులు ఈ పది సంవత్సరాలలో కనుమరుగయ్యే విధంగా కేంద్ర ప్రభుత్వం కుట్రలు చేస్తుందని చెప్పారు. కార్మికులు ఐక్యం కావాలని పిలుపు నిచ్చారు. కష్టాలు, బాధలు, కనీస వేతనం సమస్యల పరిష్కారం కోసం ఉద్యోగ కార్మికులు ఎదురు చూస్తున్నారని తెలిపారు. దుకాణాల్లో 12 నుంచి 15 గంటలు పనిచేస్తున్నా గత, ప్రస్తుత పాలకులు పట్టించు కోవడం లేదని పేర్కొన్నారు. ఈ ఎన్నికల కాలంలో మేడేని పెద్దఎత్తున నిర్వహించాలని సిఐటియు పిలుపు నిస్తుందన్నారు. మండల, పట్టణ ప్రాంతాలలో రంగాల, సంఘాల నాయకులు పాల్గొనాలని మేడేను జయప్రదం చేయాలని తెలిపారు. నిజానికి ఈ ఎన్నికల యుద్ధం వైసిపి టిడిపి, జనసేనకు మధ్య కాదని, బిజెపికి ప్రజలకు మధ్య జరిగే యుద్ధమని చెప్పారు. పదేళ్లుగా రాష్ట్రాన్ని పాలించిన ఈ పార్టీలు విభజన చట్టంలోని హామీలను అమలు చేయించు కోడానికి విశాఖ ఉక్కు ప్రయివేట్ పరం కాకుండా ఆపడానికి నిరుద్యోగుల సమస్యలు కోసం కేంద్రంలోని మోడీ ప్రభుత్వాన్ని ఏనాడూ నిలదీయలేదన్నారు. జిల్లాలో కార్మికుల ఓట్లు కోసం

మాట్లాడుతున్న రామాంజులు

పాలకులు ప్రాకులాడుతున్నారని, ఏనాడు కార్మిక హక్కులు, వారి సమస్యలు పట్టించుకొని వారికి ఓటు అనే ఆయుధంతో సరైన గుణపాఠం చెప్పాలన్నారు. మేడే స్ఫూర్తితో సిఐటియు ముందుకు వెళు తుందన్నారు. మే 1న ఉదయం 9:00 మున్సిపల్ ఆఫీస్ దగ్గర గంటలకు ర్యాలీ ప్రారంభమ వుతుందని కంసాలవీధి నుంచి టాన, బంగ్లా బస్టాండ్ మీదుగా తిరిగి మున్సిపాలిటీ కార్యాలయం వరకు నిర్వహించడం అక్కడే సభ కూడా నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. కార్యక్రమానికి ఉద్యోగ, ఉపాధ్యాయ, కార్మిక సంఘాలు పెద్దఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని పిలుపు నిచ్చారు. జిల్లాలో సిఐటియు నాయకత్వం అన్ని మండలాల్లో మే డే జెండా ఎగురవేయాలని పేర్కొన్నారు. కార్యక్రమంలో సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు ఎ.వి. రమణ జిల్లా కార్యదర్శి డి. భాగ్యలక్ష్మి జిల్లాకమిటి సభ్యులు యస్. ఫయాజ్ నాయకులు డి విజయమ్మ పాల్గొన్నారు.

'సమాజం ఎదుగుదలలో ఉపాధ్యాయులదే ప్రముఖ పాత్ర'

మాట్లాడుతున్న రాంప్రసాద్‌రెడ్డి

ప్రజాశక్తి-రాయచోటి

నేటి సమాజం ఎదుగుల ఉపాధ్యాయులదే ప్రముఖ పాత్రని టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి పేర్కొన్నారు. ఆదివారం మదనపల్లె రోడ్డులోని అజయ్ రెసిడెన్సిలో జెఎసి ప్రయివేట్ విద్యాసంస్థల ఆధ్వర్యంలో విద్యా సదస్సు నిర్వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన రాజంపేట పార్లమెంటు ఎన్‌డిఎ కూటమి అభ్యర్థి నల్లారి కిరణ్ కుమార్ రెడ్డి, తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే గడికోట ద్వారకనాథ్ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా రాంప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ వైసిపి ప్రభుత్వం ప్రయివేట్ విద్యాసంస్థలకు తీరని అన్యాయం చేసిందని తెలిపారు. తెలుగుదేశం పార్టీ ప్రభుత్వం అధికారంలోకి రాగానే ప్రయివేట్ స్కూల్స్, కాలేజీలలో పనిచేసే టీచింగ్ నాన్ టీచింగ్ ఉపాధ్యాయులందరికీ పక్కా గృహాలు నిర్మించి ఇస్తామని అన్ని విధాల ఆదుకుంటామని హామీ ఇచ్చారు, రాబోయే ఎలక్షన్లలో సైకిల్ గుర్తుకు ఓటు వేసి రాయిచోటి అసెంబ్లీ స్థానం నుండి పోటీ చేస్తున్న మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి అయిన తనను, రాజంపేట పార్లమెంటరీ స్థానం నుంచి పోటీ చేస్తున్న నల్లారి కిరణ్ కుమార్ రెడ్డిని అత్యధిక మెజారిటీతో గెలిపించవలసిందిగా కోరారు. కార్యక్రమంలో ప్రయివేట్ స్కూల్స్ కాలేజీల కరస్పాండెంట్, ప్రవేట్ స్కూల్స్ కాలేజీలలో పని చేసే ఉపాధ్యాయులు, నాన్ టీచింగ్ స్టాఫ్ పాల్గొన్నారు.

నేడు అంతర్జాతీయ నృత్య దినోత్సవం

ప్రజాశక్తి - కడప అర్బన్

యోగివేమన విశ్వవిద్యాలయం ఆధ్వర్యంలోని సి.పి.బ్రౌన్‌భాషా పరిశోధన కేంద్రంలో ఈనెల 29న సాయంత్రం 5-30 గంటలకు అంతర్జాతీయ నృత్యదినోత్సవం సందర్భంగా తిరుపతిలోని భారతీయ నత్యసంస్థాన్‌కు చెందిన 30 మంది ప్రముఖ నర్తకీమణులతో భరతనాట్యం, కూచిపూడి నృత్య ప్రదర్శనలను నిర్వహిస్తున్నట్లు యోగివేమన విశ్వవిద్యాలయం విసి ఆచార్య చింతా సుధాకర్, రిజిస్ట్రార్ ఆచార్య వై.పి.వెంకట సుబ్బయ్య, సి.పి.బ్రౌన్ భాషా పరిశోధన కేంద్రం సంచాలకులు ఆచార్య టి.రామప్రసాదరెడ్డి ఒక సంయుక్త ప్రకటనలో పేర్కొన్నారు. ఈ అరుదైన అవకాశాన్ని విద్యార్థులు, పాఠకులు, కళాప్రియులు వినియోగించుకోవాలని తెలిపారు.

వైసిపితోనే ప్రజలకు మేలు : అంజాద్‌బాషా

ప్రజాశక్తి - కడప

ప్రతి ఇంటికీ సంక్షేమ పథకాలు వైసిపి ప్రభుత్వంలో చేరాయని, వైఎస్ జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వంలోని ప్రజలకు మేలు, లబ్ధి కలుగుతుందన్న అన్న భరోసా, నమ్మకం

వృద్ధురాలితో మాట్లాడుతున్న అంజాద్‌బాషా

ఏర్పడిందని కడప వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి ఎస్.బి. అంజాద్ బాషా అన్నారు. ఆదివారం ఉదయం కడప నియోజకవర్గంలోని 14వ డివిజన్ కార్పొరేటర్ కే. బాబు ఆధ్వర్యంలో చంద్రమౌళి నగర్ ప్రకాష్ నగర్ ప్రాంతాలలో, సాయంత్రం ఒకటవ డివిజన్ కార్పొరేటర్ చిన్నయ్య ఆధ్వర్యంలో మోడమీద పల్లి ప్రాంతాలలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ ఎన్నికల ప్రచారంలో కడప వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి అంజాద్ బాషా ఇంటింటికి వెళ్లి వైసిపి పార్టీ అభ్యర్థులకు ఓటు వేసి గెలిపించాలని ప్రజలను, మహిళలను కోరారు. ఎమ్మెల్యేగా తనను, అవినాష్‌రెడ్డిని గెలిపించాలని విజ్ఞప్తి చేశారు.

31 మందికి కంటి ఆపరేషన్లు

ప్రజాశక్తి-రాయచోటి

పట్టణ పరిధిలోని చెన్నముక్కపల్లె సమీపంలో ఉన్న లయన్స్ కంటి ఆసుపత్రిలో ఆదివారం ఏర్పాటు చేసిన కంటి వైద్య శిబిరంలో 31 మంది కంటి రోగులకు ఆపరేషన్లు నిర్వహించారు. ఈ సందర్భంగా రాయచోటి నియోజవర్గంతో పాటు రాజంపేట, రైల్వేకోడూరు, ఎర్రవారిపాలెం, కె.వి పల్లె, కలకడ, కలికిరి, గుర్రంకొండ, పెద్దమండెం, కదిరి, చక్రాయపేట తదితర ప్రాంతాల నుంచి వచ్చిన 50 మంది కంటి రోగులకు పరీక్షలు నిర్వహించారు. వారిలో 31 మంది అర్హులకు ఆపరేషన్లు చేశారు. గతంలో ఆపరేషన్ చేయించుకున్న 31 మంది కంటి రోగులకు పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు ,అద్దాలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో కంటి ఆసుపత్రి చైర్మన్ వైవిఆర్ స్వరూప గుప్తా,మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ చెన్నూరు అన్వర్ బాషా, ఎపిఐఐసి డైరెక్టర్ శ్రీనివాసులు రెడ్డి, ఆసుపత్రి కమిటీ కోశాధికారి శివప్రసాద్ రెడ్డి, లయన్స్ డిస్ట్రిక్ట్ చైర్మన్ శివరాం రెడ్డి, ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు.

ఎన్నికల ప్రచారం చేస్తున్న వైసిపి నాయకులు

ప్రజలకు మేలు చేసేలా మేనిఫెస్టో : వైసిపి

ప్రజాశక్తి-పీలేరు

ప్రజలకు మరింత మేలు చేసేలా ముఖ్యమంత్రి ప్రకటించిన మేనిఫెస్టో ఉందని మాజీ ఎమ్మెల్యే జి.వి.శ్రీనాథ్‌రెడ్డి, కెవి.పల్లె మండల వైసిపి ఇన్‌ఛార్జి పెద్దిరెడ్డి సుధీర్‌రెడ్డి అన్నారు. ఆదివారం మండలంలోని రేగళ్ల పంచాయతీలోని నగరి, బోయపల్లె, జలాల్ సాబ్ పల్లి, హరిజనవాడ, చిచ్చిలివారిపల్లె, కూరపర్తివారిపల్లెలో ఎన్నికల ప్రచారం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలో సంక్షేమ పథకాలు కొనసాగాలంటే జగన్‌ను తిరిగి ముఖ్యమంత్రిని చేసుకోవాలన్నారు. జగన్ ప్రకటించిన ఎన్నికల మేనిఫెస్టో అన్ని వర్గాల ప్రజలకు ప్రయోజనం అందించేలా ఉందన్నారు. ఆచరణకు సాధ్యమయ్యే హామీలనే జగనన్న ప్రకటించారని తెలిపారు. పీలేరు అసెంబ్లీ, రాజంపేట పార్లమెంట్ అభ్యర్థులు చింతల రామచంద్రారెడ్డి, పెద్దిరెడ్డి వెంకట మిథున్‌రెడ్డిలకు ముచ్చటగా మూడో విజయాన్ని అందివ్వాలని కోరారు. కార్యక్రమంలో సింగిల్ విండో అధ్యకుడు వెంకటరమణారెడ్డి, సర్పంచ్ ఉమాదేవి, ఎంపిటిసి సుహాసిని, నాయకులు అశోక్‌రెడ్డి, సుధీర్‌రెడ్డి, నారే నాగరాజ, మోహన్‌రెడ్డి, సిద్ధారెడ్డి, బాలకృష్ణ, లక్షుం రెడ్డి, దేవేంద్రరెడ్డి, సర్దార్, ముబారక్, మల్ రెడ్డి, శివకుమార్ రెడ్డి పాల్గొన్నారు.

'దళిత ద్రోహి సిఎం జగన్'

ప్రజాశక్తి-రాజంపేట అర్బన్

వైసిపి ప్రభుత్వంలో దళితులు మనసు వెతుకు గురయ్యారని, జగన్మోహన్‌రెడ్డి దళిత ద్రోహి అని సమత సైనిక్ దళ్ రాజంపేట పార్లమెంట్ అభ్యర్థి చౌడవరం సుబ్బనరసయ్య పేర్కొన్నారు. ఆదివారం స్థానికంగా ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ దళితులు తన సోదరులని చెప్పుకొని ఎన్నికలలో విజయం సాధించిన జగన్ అధికారంలోకి వచ్చాక దళితులను అన్ని విధాల అనగదొక్కారని ఆరోపించారు. దళితులపై దాడులు చేయడం, 27 దళిత పథకాలు రద్దు చేయడం దళితుల పట్ల ఉన్న చిత్తశుద్ధిని తెలియజేస్తుందని పేర్కొన్నారు. అంబేద్కర్ విదేశీ విద్యను జగనన్న విదేశీ విద్యగా పేరు మార్చి అంబేద్కర్‌ను అవమానపరచారని ఆవేదన వ్యక్తం చేశారు. డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ స్థాపించిన సమత సైనిక్ దళ్ ద్వారా ఎంపీ, ఎమ్మెల్యేగా పోటీ చేయడం అదృష్టంగా భావిస్తున్నానని తెలిపారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీలు తనను ఆదరించి గెలిపించాలని కోరారు. సమతా సైనిక్ దళ్ రాష్ట్ర కార్యదర్శి చిరంజీవి మాట్లాడుతూ ప్రభుత్వంలో దళితులపై దాడులు, మహిళలపై అత్యాచారాలు పెరిగాయన్నారు. సమస్యలపై పోలీసుస్టేషన్, రెవెన్యూ కార్యాలయాలకు వెళితే దళితులకు న్యాయం జరగడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వంలో సుమారు 27 మంది దళిత ఎమ్మెల్యేలు ఉన్నా అసెంబ్లీలో దళితుల పక్షాన ప్రశ్నించిన దాఖలాలే లేవని ఆరోపించారు. జగన్ దళితులకు రద్దు చేసిన 27 పథకాలను వివరిస్తూ కరపత్రాలు ఆవిష్కరించారు. కార్యక్రమంలో సమతా సైనిక్ దళ్ రాయలసీమ కో-ఆర్డినేటర్ సి.గంగయ్య, అంబేద్కర్ సేవా సమితి రాష్ట్ర అధ్యక్షులు పి.మల్లిఖార్జున, ఉపాధ్యక్షులు జె.చిరంజీవి, మాల మహానాడు రాష్ట్ర ఉపాధ్యక్షులు లింగం సంజీవ్, జిల్లా ప్రధాన కార్యదర్శి కొమ్మి ఎల్లయ్య, మల్లేష్, పరమేశ్వర్, మణికంఠ పాల్గొన్నారు.

కరపత్రాలు ఆవిష్కరిస్తున్న సమతా సైనిక్ దళ్ ప్రతినిధులు

భాస్వితను సన్మానిస్తున్న రాష్ట్రోపాధ్యాయ సంఘం నాయకులు

భాస్వితను సన్మానించిన ఉపాధ్యాయులు

ప్రజాశక్తి-రాజంపేట అర్బన్

తెలంగాణ ఇంటర్మీడియట్ ఫలితాలలో రాష్ట్ర స్థాయి మొదటి ర్యాంకు సాధించిన రాజంపేట అన్నపూర్ణ హోటల్ యజమాని సానిశెట్టి మురళి కుమార్తె భాస్వితను ఆదివారం రాష్ట్రోపాధ్యాయ సంఘం రాజంపేట శాఖ ఆధ్వర్యంలో శాలువాతో ఘనంగా సన్మానించారు. 470 మార్కులకు 468 మార్కులు సాధించిన చదువుల తల్లి భాస్విత భవిష్యత్తులో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. కార్య క్రమంలో రాష్ట్రోపాధ్యాయ సంఘం రీజనల్ కన్వీనర్ నీరుగట్టు నరశింహ, రాష్ట్ర నాయకులు సుబ్రహ్మణ్యంరాజు, ఓబులేసు, జిల్లా, మండల నాయకులు గుండుబోయిన శ్రీనివాసరావు, సత్యనారాయణ, వేణుగోపాల్, సుబ్బారెడ్డి, సుబ్ర హ్మణ్యం, చంద్రశేఖర్, శంకర్‌నాయక్, హరి, స్వామినాథ్ పాల్గొన్నారు.

మైనార్టీ సెల్ అధ్యక్షులుగా నవాజ్

ప్రజాశక్తి-రాయచోటి టౌన్

మున్సిపాలిటీ మైనార్టీ సెల్ అధ్యక్షునిగా నవాజ్ క్రిష్ణను వైసిపి రాష్ట్ర అధ్యక్షులు, ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్మోహన్‌రెడ్డి నియమించారు. ఈ సందర్భంగా నవాజ్ మాట్లాడుతూ నాపై నమ్మకం ఉంచి నాకు ఈ పదవి రావడానికి సహకరించిన రాయచోటి ఎమ్మెల్యే గడికోట శ్రీకాంత్‌రెడ్డికి, ఎంపీ మిధున్‌రెడ్డికి, సిఎం వైఎస్.జగన్మోహన్ రెడ్డిలకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. మైనార్టీ జిల్లా అధ్యక్షుడు బేపారి మహమ్మద్ ఖాన్‌కి, మదనపల్లి నియోజక వర్గ పరిశీలకులు హబీబ్ ఖాన్‌కి తనపై నమ్మకం ఉంచి ఈ పదవి ఇచ్చినందుకు ధన్యవాదాలు తెలిపారు. శక్తి వంచన లేకుండా పార్టీ కోసం కృషి చేస్తానని తెలిపారు.

నిజాయితీ చాటుకున్న ఆటో డ్రైవర్

ప్రజాశక్తి-పీలేరు

పీలేరు ఆర్టీసీ బస్టాండ్ ఆవరణలోని మాషాఅల్లా ఆటో స్టాండ్ డ్రైవర్ షబ్బీర్ తన నిజాయితీని చాటుకున్నాడు. ఆదివారం సొరకాయలపేటకు చెందిన ముస్లిం దంపతులు పీలేరులో వివాహ కార్యక్రమానికి హాజరయ్యేందుకు వారి స్వగ్రామంలో షబ్బీర్ ఆటో ఎక్కారు. ఆ దంపతులిరువురూ పీలేరు నాలుగు రోడ్ల కూడలిలో ఆటో దిగే ముందు తమ వెండి నగలు, నగదు ఉన్న పర్సు వదిలి వెళ్లిపోయారు. కొంత ఆలస్యంగా ఆటోలోని పర్సు గుర్తించిన ఆటో డ్రైవర్ బాధిత దంపతులు తిరిగి వస్తారని ఎదురుచూసి, వారు ఎంతకూ రాక పోవడంతో సదరు పర్సును పోలీస్ స్టేషన్లో అప్పగించాలని వెళ్లాడు. అప్పటికే బాధితులు కూడా పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయడం కోసం వచ్చి ఉండడంతో పోలీసుల సమక్షంలో ఆ పర్సును బాధితులకు అప్పగించారు. పర్సులో రూ.15 వేలు విలువ చేసే వెండి, రూ.5 వేలు నగదు ఉందని గుర్తించారు. ఆటో డ్రైవర్ షబ్బీర్ నిజాయితీని గుర్తించిన పోలీసులు అభినందించారు. కార్యక్రమంలో సిఐ మోహన్ రెడ్డి, ఎస్ఐ నరసింహుడు, ఆటో యూనియన్ నాయకులు చాంద్ బాషా, హుస్సేన్, శివయ్య పాల్గొన్నారు.

దొరికిన పర్సును సిఐ సమక్షంలో బాధితులకు అప్పగిస్తున్న ఆటో డ్రైవర్

సమస్యల పరిష్కారంలో ప్రభుత్వం విఫలం

- ఐక్య వేదిక రాష్ట్ర చైర్మన్ కె.ఆర్.సూర్యనారాయణ

ప్రజాశక్తి - కడప అర్బన్

ప్రభుత్వం ఉద్యోగ, ఉపాధ్యాయ, కార్మిక, పెన్షనర్ల సమస్యలు పరిష్కరించడంలో విఫలమైందని సంఘాల ఐక్య వేదిక రాష్ట్ర చైర్మన్ కె.ఆర్.సూర్యనారాయణ అన్నారు. ఆదివారం సాయి శ్రీనివాస గార్డెన్స్‌లో ఐక్య వేదిక రాష్ట్ర కౌన్సిల్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కర్తవ్య నిర్వహణలో బాధ్యతగా మెలిగిన మనపై కొంతమంది విష్ప్రచారం చేస్తూ అసలు ప్రభుత్వ ఉద్యోగ వ్యవస్థే అవసరం లేదన్నట్లుగా ప్రజల నుంచి ఉద్యోగులను దూరం చేస్తున్నారని పేర్కొన్నారు. ఆత్మగౌరవం, హక్కుల కోసం ఐక్యం కావాల్సిన అవసరం ఉందని చెప్పారు. 'భజనతో కాదు-బాధ్యతతో', పార్టీలతో కాదు-ప్రభుత్వంతో' అనే నినాదంతో ఐక్యవేదిక పని చేస్తుందని తెలిపారు. బలోపేతానికి ఉద్యో, ఉపాధ్యా, కార్మిక, పెన్షనర్లు కృషి చేయాలని పిలుపు నిచ్చారు. సిపిఎస్, జిపిఎస్ రద్దు చేసి ఓపిఎస్ పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు. 12వ పిఆర్‌సి వెంటనే అమలు చేసి సకాలంలో డిఏ చెల్లించాలని పేర్కొన్నారు. రూ.25 వేల కోట్లకు పైగా ఉన్న పెండింగ్ పిఆర్‌సి, డిఏ, ఎస్ఎల్ఎస్, ఎపిజిఎల్ఐ బకాయిలు చెల్లించాలని తెలిపారు. 1వ తేదీనే జీతాలు, పెన్షన్ చెల్లింపు చట్టబద్ధం చేయాలని డిమాండ్ చేశారు. ఎన్ఎంఆర్ కంటింజెంట్, కాంట్రాక్ట్, అవుట్ సోర్సింగ్ ఉద్యోగుల రెగ్యులరైజేషన్ చేయాలని పేర్కొన్నారు. పెన్షనర్లకు అదనపు క్వాంటమ్ ఆఫ్ పెన్షన్ అమలు చేయాలని చెప్పారు. మెరుగైన హెల్త్ స్కీం అమలు చేయాలని తెలిపారు. ఇళ్లస్థలాలు కేటాయించాలని డిమాండ్ చేశారు. టీచర్స్ యూనిఫైడ్ సర్వీస్ రూల్స్ సమస్యకి శాశ్వత పరిష్కారం-మెరుగైన విద్యా వ్యవస్థ ఏర్పాటుకు

సమావేశంలో మాట్లాడుతున్న రాష్ట్ర చైర్మన్ కె.ఆర్.సూర్యనారాయణ

చట్టబద్ధ చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. గ్రామ, వార్డు సచివాలయ ఉద్యోగులకు నోషనల్ ఇంక్రిమెంట్లు, సర్వీస్ రూల్ అమలు, సంస్థాగత సమస్యలకు పరిష్కారం చూడాలని తెలిపారు. ఎపిఎస్ ఆర్‌టిసి ఉద్యోగుల విలీన సమస్యలు పరిష్కరించాలని చెప్పారు. ఉద్యోగ, ఉపాధ్యాయ సమస్యల పరిష్కారానికి చట్టబద్ధమైన వ్యవస్థ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. సమాచార హక్కు చట్టం కింద కూడా ప్రభుత్వం సమాచారం ఇవ్వడం లేదని పేర్కొన్నారు. ఒకటవ తేదీ ఉద్యోగులకు, పెన్షనర్లకు జీతాలు చెల్లించకపోయినా ఆహా, ఓహో అని ఎప్పుడైతే బజన చేసే పరిస్థితికి ఉద్యోగ సంఘాలు దిగజారిపోయాయో వేలాదిగా పెరుకుపోయిన బకాయిలు ఎలా చెల్లిస్తుంది అడి అడిగే పరిస్థితిలో లేరని విమర్శించారు. ప్రభుత్వానికి గట్టి బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు. సమావేశంలో రాష్ట్ర సెక్రటరీ జనరల్ బాజి, జిల్లా అధ్యక్షులు ఎం.రమేష్‌కుమార్, ప్రధాన కార్యదర్శి జె.సుదర్శన్‌రెడ్డి, అన్నమయ్య జిల్లా అధ్యక్షులు శ్రీనివాసులరెడ్డి, ఉద్యోగులు పాల్గొన్నారు.

సిఎం జగన్ వెంటే జనం

ఇంటింటి ప్రచారంలో వైఎస్.భారతి

ఇంటింటి ప్రచారం చేస్తున్న వైఎస్ భారతి, సమత

ప్రజాశక్తి -పులివెందుల టౌన్

సార్వత్రిక ఎన్నికల్లో భాగంగా వైసిపి అభ్యర్థుల తరపున వారి సతీమణులు ఇంటింటి ప్రచారం చేస్తున్నారు. ఆదివారం తొండూరు మండలం ఇనగనూరు గ్రామంలో ఇంటింటి ప్రచారంలో పాల్గొన్న ముఖ్యమంత్రి వైఎస్.జగన్మోహన్‌రెడ్డి సతీమణి వైఎస్.భారతి, కడప ఎంపీ వైఎస్.అవినాష్‌రెడ్డి సతీమణి సమత ఇంటింటి ప్రచారం చేస్తూ వైసిపి అభ్యర్థులను గెలిపించాలని కోరారు. ఈ సందర్భంగా ప్రతి ఇంటికి తిరిగి ప్రతి ఓటర్లను ఆప్యాయంగా పలకరించి యోగక్షేమాలు తెలుసుకున్నారు. జగన్మోహన్‌రెడ్డిని, అవినాష్‌రెడ్డిని గెలిపించాలన్నారు. ఈ సందర్భంగా భారతి మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్. జగన్మోహన్‌రెడ్డి చెప్పింది చేస్తాడని, టిడిపి అధినేత చంద్రబాబు చెప్పి మోసం చేస్తాడని, జగన్ వెంటే జనం ఉన్నారని గెలిచేది వైసిపి అని పులివెందులలో గతం కంటే ఎక్కువ మెజార్టీ వస్తుందన్నారు. గతంలో కూడా చంద్రబాబు నాయుడు ఇచ్చిన హామీలు నెరవేర్చలేదని ఆయన హామీలన్నీ మోసపూరితమైన హామీలేనని జగన్ పేదలకు ఎన్నో సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టడం జరిగిందని మళ్లీ సంక్షేమ పథకాలు కొనసాగాలంటే వైసిపి గెలిపించాలని పేర్కొన్నారు. కార్యక్రమంలో వైఎస్.అవినాష్‌రెడ్డి సతీమణి సమత, అభిషేక్‌రెడ్డి సతీమణి కృష్ణచైతన్య, వైసిపి నాయకులు దశరథరామిరెడ్డి పాల్గొన్నారు.

ఇండియా వేదికతోనే రాష్ట్రాభివృద్ధి

- సిపిఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు ఈశ్వరయ్య

ప్రజాశక్తి-రాజంపేట అర్బన్

ఇండియా కూటమితోనే రాష్ట్ర అభివృద్ధి జరుగుతుందని సిపిఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు గుజ్జుల ఈశ్వరయ్య అన్నారు. ఆదివారం ఇండియా వేదిక బలపరిచిన రాజంపేట పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి షేక్ బషీద్, సిపిఐ శాసనసభ అభ్యర్థి బొకే విశ్వనాథ నాయక్ ఎఐటియుసి కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ బిజెపి పాలనలో నిత్యావసర ధరలు ఆకాశాన్ని అంటాయని, జిఎస్‌టి పేరుతో ప్రజలపై పన్నుల భారం మోపుతోందని విమర్శించారు. మోడీ కార్పొరేట్లకు వత్తాసు పలుకుతూ సామాన్యుల నెత్తిన కుంపటి పెట్టారని ఆరోపించారు. మోడీ, అమిత్‌షాలు ఈ ఎన్నికలలో 400 లోక్‌సభ స్థానాలు సాధించి ప్రపంచ మేధావి డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ రచించిన రాజ్యాంగాన్ని రూపు మాపేందుకు ప్రయత్నిస్తున్నారని, మత విద్వేషాలు రెచ్చగొట్టి పబ్బం గడుపుకునే బిజెపి ప్రభుత్వం తిరిగి అధికారంలోకి రాకుండా ప్రజలే అడ్డుకట్ట వేయాలని సూచించారు. రాష్ట్రంలో జగన్మోహన్‌రెడ్డి బిజెపితో అనధికారిక సంబంధాలు నెరపుతూ రాష్ట్రాన్ని బిజెపి కబంధహస్తాలకు అప్పగించారని విమర్శించారు. కాంగ్రెస్ పార్టీ రాజంపేట పార్లమెంటు అభ్యర్థి షేక్ బషీద్, సిపిఐ అసెంబ్లీ అభ్యర్థి బొకే విశ్వనాథ్ నాయక్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్ కేంద్ర ప్రభుత్వం చేతిలో కీలుబొమ్మలా మారాడని ఆరోపించారు. రాష్ట్రంలో అభివృద్ధి అటకెక్కిందని, సామాన్యులపై

అభివాదం చేస్తున్న ఇండియా వేదిక నాయకులు

దాడులు, నిత్యావసర వస్తువుల ధరలకు రెక్కలు వచ్చాయని పేర్కొన్నారు. ప్రశ్నించిన వారిపై పోలీసుల వేధింపులతో రాష్ట్రం అల్లకల్లోలంగా ఉందని తెలిపారు. రాష్ట్రం తిరిగి కోలుకోవాలంటే ఇండియా కూటమి అధికారంలోకి రావాలని ఆశాభావం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో సిపిఐ అన్నమయ్య జిల్లా కార్యదర్శి పి.ఎల్.నరసింహులు, జిల్లా సహాయ కార్యదర్శి మహేష్, సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు చిట్వేలి రవికు మార్, కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు అల్లాబక్ష్, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు మండెం సుధీర్, సిపిఐ నియోజకవర్గ సహాయ కార్యదర్శి ఎంఎస్ రాయుడు, ఎఐటియుసి పట్టణ కార్యదర్శి సికిందర్, సిపిఎం నాయకులు సురేష్, కాంగ్రెస్ పార్టీ నాయకులు వేణుగోపాల్ రెడ్డి, నాగేశ్వరరావు, గాలి చంద్ర, సిద్ధి గల శ్రీనివాసులు, సుమిత్రమ్మ, జ్యోతి చిన్నయ్య, బాషా పాల్గొన్నారు.

పరీక్ష కేంద్రాన్ని తనిఖీ చేస్తున్న వైవీయూ విసి

ప్రశాంతంగా ఏపీ సెట్

- 84.83 శాతం మంది అభ్యర్థులు హాజరు

ప్రజాశక్తి - కడప అర్బన్

ఎపి స్టేట్ ఎలిజిబిలిటీ టెస్ట్ (ఎపిసెట్) ఆదివారం ప్రశాంతంగా ముగిసింది. 84.83 శాతం మంది అభ్యర్థులు పరీక్ష రాశారు. పోలీసులు, కళాశాల సిబ్బంది అభ్యర్థుల హాల్ టికెట్లు, గుర్తింపు కార్డులు పరిశీలించారు. వైవీయూతో పాటు నగరంలోని 8 కేంద్రాల్లో ఉదయం 9.30 గంటలకు పరీక్ష ప్రారంభమైంది. ఏ చిన్న పొరపాటుకు తావివ్వకుండా కట్టుదిట్టంగా నిర్వహించారు. యూనివర్సిటీ నుంచి నియమితులైన ప్రత్యేక పరిశీలకులు, కళాశాల చీఫ్ సూపరింటెండెంట్స్ పర్యవేక్షించారు. వైవీయూ విసి సుధాకర్ పరీక్ష కేంద్రాలను తనిఖీ చేశారు. ఎపి సెట్ ప్రాంతీయ సమన్వ యకర్త పి.ఎస్.షావలిఖాన్ మార్గదర్శకంలో ఈ పరీక్ష కొనసాగాయి. 8 కేంద్రాల్లో 2,047 మంది పరీక్షలకు హాజరయ్యారు. 336 మంది గైర్హాజరయ్యారు. ఎపి సెట్ ప్రత్యేక పరిశీలకులు, వైవీయూ కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినేషన్స్ ప్రొఫెసర్ ఈశ్వర్‌రెడ్డి కడపలోని పరీక్ష కేంద్రాలను పర్యవేక్షించారు.

సంఘ సంస్కరణ దిశగా 'కాళ్లకూరి' నాటకాలు

- ఆచార్య మూల మల్లికార్జునరెడ్డి

ప్రజాశక్తి - కడప అర్బన్

వంద సంవత్సరాల కితమే నాటి సమాజాన్ని సంస్కరించే సాంఘిక నాటకాల్ని రాసి కాళ్లకూరి నారాయణరావు సంఘ సంస్కర్తగా కీర్తింపబడ్డారని వైయస్సార్ జిల్లా రచయితల సంఘం అధ్యక్షులు ఆచార్య మూల మల్లికార్జునరెడ్డి అన్నారు. జిల్లా రచయితల సంఘం వారు కడప రాజీవ్ కల్చరల్ క్లబ్‌లో కాళ్ళకూరి వారి 154వ జయంతిని నిర్వహించారు. మొదట కాళ్లకూరి నారాయణ రావు చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. మల్లికార్జున రెడ్డి మాట్లాడుతూ వేశ్యా వత్తిని నిరసిస్తూ ఆయన రాసిన 'చింతామణి' నాటకం కొన్ని వేల సార్లు ప్రదర్శింపబడి ప్రేక్షకాదరణ పొందిందని అన్నారు.డాక్టర్ వెల్లాల వెంకటేశ్వరాచారి, జీవకళ సత్యనారాయణ మాట్లాడుతూ కాళ్లకూరి వారు మద్యపానం వల్ల జరిగే అనర్ధాలను 'మధుసేవ' నాటకం ద్వారా, వరకట్నాల వల్ల ఎదుర్కొనే ఇబ్బందుల్ని 'వరవిక్రయం' నాటకం ద్వారా తెలియజేశారన్నారు. డి.గంగయ్య, శ్రీనివాసరాజు, ఓబులేసు, బాల ఓబయ్య గార్లు కాళ్లకూరి వారు చేసిన సంఘసంస్కరణ విధానాన్ని, ఆయన నాటక సాహిత్యాన్ని కొనియాడారు. s చింతామణి నాటకం లో అనేక పాత్రలు పోషించి ప్రేక్షకులతో నీరాజనాలందుకున్న ప్రముఖ రంగస్థల కళాకారులు మందల మురళి, చిన్న మాసు పల్లె వెంకటరమణ, బాల పెంచలయ్య, జె.రాయుడును ఘనంగా సత్కరించారు. సత్కార గ్రహీతలు స్పందిస్తూ కాళ్ళకూరి వారి జయంతి సందర్భంగా వైయస్సార్ జిల్లా రచయితల సంఘం వారిచే సత్కారం అందుకోవడం సంతోషమని పేర్కొన్నారు.

కళాకారులను సన్మానిస్తున్న మల్లికార్జునరెడ్డి